సూర్య
www.suryaa.com
# ప్రజ్ఞ
suryaapragnamagazine@gmail.com
బుధవారం 9 ఏప్రిల్ 2025
పేజీలు 8




కరెంట్ అఫైర్స్




# బాధల్లో నిరుద్యోగులు..
# మరి బాధ్యత ఎవరిది...?

## DSC, TET SPECIAL

## APPSC, TGPSC




సాంఘికశాస్త్రం




బయాలజీ



ఎకానమి




పాలిటీ

సూర్య
బుధవారం | ఏప్రిల్ 9 | 2025





# బాధల్లో నిరుద్యోగులు: మరి బాధ్యత ఎవరిది...?

**పోటీ పరీక్షలకి ప్రిపేరవ్వాలి. ఒక పెద్ద గవర్నమెంట్ ఆఫీసర్ ఉద్యోగం సాధించాలి" అనే బలమయిన కోర్కెను పెట్టుకొని ప్రిపరేషన్ ప్రారంభిస్తారు. ఎంతపెద్ద సిలబస్ అయినా కొండలు పిండి చేయాలని సిద్ధమవుతారు తప్పించి అస్సలు వెనకడుగు వేయరు. కొన్ని వందల, వేలపేజీలు చదువుతారే తప్ప అలసిపోరు. ఫలానా అతను లేదా ఆమెకు సర్కారీ నౌకరీ వచ్చిందని తెలియగానే మరింతగా పట్టుబిగించి చదువుతారు. తాము ఇబ్బంది పడతారు తప్ప ఇంటివద్ద ఉన్నవాళ్ళకి తమ కష్టాన్ని చెప్పకోరు. పంటికింద బాధను, కంటికింద కన్నీరును దాచుకొని ప్రిపరేషన్ చేస్తారు.**

పోటీ పరీక్షలకి ప్రిపేరయ్యే యువతకు చదువే లోకం. సమయానికి అన్నం తినరు. ఆరోగ్యం పట్టించుకోరు. రోజుకు పదిసార్లు తమవద్ద ఉన్న డబ్బులను లెక్కించుకుంటారు. ఎందుకంటే ఈ డబ్బులే నెలంతా కనీస అవసరాలకు రావాలి. జాగర్తగా ఖర్చు పెట్టుకోవాలి! మళ్ళీ నెల మధ్యన అమ్మానాన్నలు డబ్బులు పంపించలేరు అనుకుంటూ తాము ఇబ్బంది పడతారు తప్ప ఇంటివద్ద ఉన్నవాళ్ళకి తమ కష్టాన్ని చెప్పుకోరు. పంటికింద బాధను, కంటికింద కన్నీరును దాచుకొని ప్రిపరేషన్ చేస్తారు. సంతోషంగా పోటీ పరీక్షల ప్రిపరేషన్ చేసేవారు చాలా తక్కువ. సమస్యల్లోంచే, సమస్యల మధ్య ఉండి మొండి ధైర్యంతో పోటీ పరీక్షలకి ప్రిపేరయ్యేవారే ఎక్కువ.

ఆడుతూ, పాడుతూ సంతోషంగా ఉండవలసిన యువతకు గవర్నమెంట్ జాబ్ సాధన అనేది పెద్ద టాస్క్. పదో తరగతి పూర్తయితే చాలు. గవర్నమెంట్ ఉద్యోగం కొరకు పోరాటం మొదలవుతుంది. చుట్టుపక్కల తెలిసిన వాళ్ళే 'గవర్నమెంట్ జాబ్ సాధన' అనే ఛట్రంలోకి తోసిపడేస్తారు. పాపం చాలామంది తల్లిదండ్రులకు పోటీ పరీక్షల్లోని పోటీ గురించి తెలియదు. బిడ్డ లేదా బిడ్డడు హైదరాబాద్ వెళ్ళాడు... ఉద్యోగం వస్తుంది అనుకుంటారు. తమ పిల్లల గురించి అడిగిన వారికి, అడగని వారికి గొప్పగా చెప్పడం మొదలెడతారు. ఇది ఒక రకంగా పోటీ పరీక్షల ప్రిపరేషన్ అభ్యర్థిలో ఒత్తిడిని పెంచుతుంది. ఏ పండక్కో, చావుకో చుట్టంచూపుగా ఇంటికి వచ్చినపుడు అందరి కళ్ళు వీరిపైనే ఉంటాయి. జాబ్ కొట్టకముందే ఇంత పెద్ద దిష్టిని ఎదుర్కోవలసి వస్తుంది. అందుకనే పోటీ పరీక్షల ప్రిపరేషన్‌లో భాగంగా హైదరాబాద్ వెళ్ళినా, విశాఖపట్నం వెళ్ళినా, ఢిల్లీ వెళ్ళినా అంత పట్టాన పిల్లలు ఇంటికి రారు. పాపం సంవత్సరాల తరబడి అక్కడనే ఉండిపోతారు. వారికి మాత్రం ఇంటికి రావాలని ఉండదా? ఉంటుంది. చిన్నప్పటి నుండి పుట్టి పెరిగిన ఊరు. ఎవరికి మాత్రం రావాలని ఉండదు? కాని పరిస్థితులు వారికి తమ ఊరినే అపరిచితులను చేస్తాయి.

మరోరకం తల్లిదండ్రులు ముఖ్యంగా తండ్రులు వయసుకు వచ్చిన తమ బిడ్డలను ఒకటే తిడుతుంటారు. అలాగని ఈ తండ్రులు నిరక్షరాస్యులు కూడా కాదు. బాగా చదువు కున్నవారే. ఉద్యోగాలు చేస్తున్నవారే. ఒక ఉద్యోగ సాధనకు ఎన్ని కష్టాలు పడాలో వీరికి క్రిస్టల్ క్లియర్‌గా తెలుసు. ఒకప్పుడు వీరూ ఈ కష్టాలు పడినవారే. అన్నీ తెలిసి ఉండి కూడా బిడ్డలను టార్చర్ పెడుతుంటారు. ముఖ్యంగా భోజనాల సమయంలో భజన మొదలెడతారు. పిల్లలు గట్టిగా రెండు ముద్దలు నోట్లో వేసుకున్నారో లేదో ఒక శత్రువుని చూసినట్టు చూస్తూ తిట్టడం మొద లెడతారు. పాపం ఆ పిల్లలు చేసిన తప్పు ఇంకా లైఫ్‌లో సెటిల్ కాకపోవటమే. అది పిల్లల చేతిలో లేదు పైవాడు ఇవ్వాల్సిందే. పిల్లలు చేయవలసినది గట్టి ప్రిపరేషన్ మాత్రమే కదా! ఇది ఆ తండ్రులకి కూడా తెలుసు. ఇంకా అమ్మ సర్దిచెపుతుంది



కాబట్టి తండ్రి ఆ పూటకి తగ్గుతాడు. పూటపూటకి భోజనం చేయాలంటే సొంత ఇంట్లోనే పిల్లలు భయపడే పరిస్థితి. అలాగని తండ్రి చెడ్డవాడు కాదు, బిడ్డలను తిట్టి ఆనక తన భార్యముందు పిల్లలకి తెలియకుండా కళ్ళ నీళ్ళు పెట్టుకుంటాడు. అనవసరంగా బిడ్డలను తిట్టి నాను అని. ఆ ప్రభావం ఆ తండ్రిపైన కూడా నాలుగైదు రోజులుంటుంది.ఎవరికీ చెప్పుకోలేడు. డల్‌గా ఉంటాడు.

బ్రిటీషోడి కాలం నుండి వ్యవస్థలో వచ్చిన ఒక మార్పు ఏమిటంటే, గవర్నమెంట్ జాబు. గవర్నమెంట్ జాబు గిరాకీని పెంచింది బ్రిటీషర్సే. అంతకుముందు కులవృత్తుల్లో వారసత్వంగా పనిచేసుకొని బ్రతికేవారు. అప్పట్లో లైఫ్ సెటిల్‌మెంట్ అంటే తండ్రి చేసే పనిని బిడ్డలు నేర్చుకోవటమే. కానీ కాలమనంలో గవర్నమెంట్ నౌకరీకి విపరీతమైన గిరాకీ పెరిగింది. మా నాన్నల పిరియడ్‌లో గవర్నమెంట్ జాబ్‌కి ఎవరూ వెళ్ళేవారు కాదట. వస్తే చాలు ఏదో ఒక సర్టిఫికేట్ పెట్టుకొని జాబ్ ఇచ్చేవారు. జాబు చేస్తూ ఇష్టం లేక ఇంటికి వచ్చేస్తే రెండు మూడు రోజులకి కొత్వాల్ వచ్చి పట్టుకొని వెళ్ళి మరీ జాబులో కూర్చోబెట్టేవారుట. ఇది గతంలో మన దేశంలోనే జరిగింది. మరి ఇప్పుడో... ఒక ఉద్యోగం, అది కూడా సర్కారీ ఉద్యోగం సాధించాలంటే బ్రహ్మ ప్రళయం అవుతోంది. ఇంకా నయం సాఫ్ట్‌వేర్ వచ్చింది కాబట్టి యూత్ కొంతలో కొంత బతికిపోయారు. పాపం అక్కడ కూడా పరిస్థితి సరిగ్గా లేదు. పాతికవేలకి మించి ఇవ్వటం లేదు. సుందర్ పిచ్చాయ్, సత్య నాదెండ్ల లాంటి వారికి తప్ప. సాఫ్ట్‌వేర్ జాబ్‌లో టెన్షన్ దెబ్బకి వారానికి రెండు రోజులు సెలవు దినాలు కావాల్సి వస్తున్నది. ఒంటిలో ఓపిక ఉన్నంతవరకే సాఫ్ట్‌వేర్ జాబ్. వయసు యాభై వస్తే అప్పటివరకు చేసిన కష్టానికి మూలపడవలసిందే. కనుకనే ఒక గవర్నమెంట్ జాబ్ అంటూ యువత ఎక్కడా లేని భారం మోయడానికి పాపం సిద్ధపడిపోతున్నారు.

ఇక కొన్ని నెలలు, కాదు కాదు, కొన్ని సంవత్సరాల తరబడి ప్రిపరేషన్ తరువాత ఉద్యోగ పరీక్షలు రాస్తారు. వేయి పోస్టులకి ఐదు లక్షల మంది పరీక్షలు రాస్తారు. మళ్ళీ మెయిన్స్‌కు ఇదే వేయి పోస్టులకి లక్ష మంది రాస్తారు. ఫైనల్‌గా వేయి మందికి ఉద్యోగాలు వస్తాయి. మిగిలిన వాళ్ళు మళ్ళీ నోటిఫికేషన్ కొరకు ఎదురు చూస్తుంటారు. పరిస్థితులు సహకరించనివారు ఓపిక లేని వారు ప్లాన్ బికి వెళ్ళిపోతారు. వెళ్ళిపోయినా గవర్నమెంట్ ఉద్యోగం పైన మనసులో పీకుతూనే ఉంటుంది. మనసులో ప్రేమించిన అమ్మాయి దూరం అయితే ఎంత ఎటాచ్‌మెంట్ ఉంటుందో, పోటీ పరీక్షల రంగం నుండి నిష్క్రమించడం కూడా అంతే బాధగా ఉంటుంది. ఐదేళ్ళపాటు చదివీ చదివీ రాసిన పరీక్ష పోతే సెలక్ట్ కాకపోతే ఏడుపు వస్తుంది. నిజంగా ఇది పెయిన్‌ఫుల్ సిచ్యువేషన్. మరి ఎందుకు సెలక్ట్ కాలేక పోయినాం. దీనికి మూలాలు బలంగానే ఉంటాయి. అందరిలానే కష్టపడతారు. కానీ కొద్దిలో టార్గెట్ మిస్ అవుతారు. కారణం ఒకటి తల్లిదండ్రులు బిడ్డల స్టామినాను గుర్తించి ప్రోత్సహించాలి. వారికి చక్కటి అనుకూల వాతావరణాన్ని కల్పించాలి. రెండోది, కోచింగ్ ఇస్తామని పిల్లల వద్ద డబ్బులు తీసుకొని సరైన కోచింగ్ ఇవ్వకపోవటం మహాపాపం. కోచింగ్ సెంట ర్స్‌లో బోధన జరిగితే కనుక దానిని బాధ్యతగా తీసు కుంటే కనుక ఉద్యోగాలు సాధించవచ్చు. సరైన కోచింగ్ సెంటర్‌ని ఎంచుకోవటం లోనే పెద్ద తమాషా దాగి ఉంది. మూడోది సోషల్ మీడియా, మా టైమ్‌లో ఇంత గందర గోళం లేదు. మొన్నటికి మొన్న ఎ.పి.లో గ్రూప్–2 మెయిన్స్ పరిక్ష జరిగిన తరువాత ఇష్టం వచ్చిన రీతిలో కటాఫ్ మార్కులు చెప్పేసారు. నూట నలభైకి కూడా జాబ్ వస్తుందని పెద్ద శాస్త్రవేత్తల్లాగా అంచనా వేసి పాపం పిల్లల అంచనాని పెంచేసారు. తీరా రిజల్ట్స్‌లో బోల్తా పడ్డారు. పిల్లలు వీరిపై దుమ్మెత్తి పోస్తున్నారు. స్టూడెంట్స్ లైఫ్ కదా. అవసరం అయితే మంచి చేయాలి. పిల్లల మంచి కొరకు వారి వెనక నిలబడాలి. అంతేగాని కన్‌ఫ్యూజ్ చేయరాదు. ఇక నాలుగవది ప్రభుత్వం, కక్కుర్తిగా నోటిఫికేషన్‌లు ఇవ్వడం, ఎలక్షన్ ముందు పిల్లలను పరుగులు పెట్టించడం, ప్రిపరేషన్‌కి సమయం ఇవ్వకపోవటం, ఎగ్జామ్స్‌కి ముందు పిల్లలను కన్‌ఫ్యూజ్ చేయడం, ఇంకా చెప్పుకుంటూ పోతే నేను మరో ఆర్టికల్ రాయవచ్చు. ఏ ప్రభుత్వం అయినా నిరుద్యోగుల పట్ల ఇదే తంతు.

సమాజంలో రకరకాల వర్గాల వారికి అడిగిన వారికి, అడగని వారికి ఆకర్షణీయ సంక్షేమ పథకాలు ప్రకటించడం, వారి ఇళ్ళకి వెళ్ళి ఫోటోలు, పబ్లిసిటీ చేసుకోవటం. మరి ప్రభుత్వాలకి నిరుద్యోగులు కనబడరా? వారు మనుషులు కాదా? మేనిఫెస్టోలో పెద్దపెద్ద అక్షరాలతో నిరుద్యోగ భృతి అంటూ ప్రచారం చేసుకొని ఓట్లు వేయించుకొని ఆనక భృతి లేదు, ఏమీ లేదు. దాని ఊసే ఉండదు.

**సగటు నిరుద్యోగి అమ్మాయి అయినా, అబ్బాయి అయినా ఒక వయస్సుకి వచ్చిన తరువాత తల్లిదండ్రుల వద్ద డబ్బులు అడగలేరబ్బా. ఎంతో మానసిక ఘర్షణకు గురయితే కానీ తల్లిదండ్రుల వైపు డబ్బుల కోసం చూడరు. జాబులు వచ్చేవరకు ప్రభుత్వాలు నిరుద్యోగ భృతి ఇవ్వాలి. తన బిడ్డల్లా ఆదుకోవాలి. పి–4 ద్వారా ధనవంతులు పేదలకు సాయం చేయడం మంచిదే. అలాని అదే చేతితో వారి ద్వారా కొంత ఫండ్‌ని సేకరించి ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇవ్వవచ్చు. కావలసినది చిత్త శుద్ధి. అపుడే నిరుద్యోగులకి కొంత మేరకు అయినా ఉపశమనం కలుగుతుంది.**

**నిరుద్యోగులను పట్టించు కోండి..పెద్ద సార్లూ..**



హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## డియస్సీ టెట్ ప్రత్యేకం జాగ్రఫీ



### యూరప్ ఖండం

- $34^{0}51'$ ఉత్తరం నుండి $81^{0}41'$ ఉత్తర అక్షాంశము మరియు $24^{0}33'$ పశ్చిమం నుండి $69^{0}03'$ తూర్పు రేఖాంశముల మధ్య విస్తరించి ఉన్నది.
- ఆస్ట్రేలియా తరువాత రెండవ చిన్న ఖండము. ఆసియా మరియు యూరప్‌లను కలిపి యురేషియా అని పిలుస్తారు.
- లాండ్ ఆఫ్ ఫారెస్ట్ అండ్ లేక్స్ – ఫిన్‌లాండ్ మాంచెస్టర్స్ ఆఫ్ ఇటలీ – మిలాన్. ఇది పోనది ఒడ్డున ఉంది. నూలు మరియు పట్టు వస్త్రాలకు ప్రసిద్ధి.
- డెట్రాయిట్ ఆఫ్ ఇటలీ – టూరిన్. ఇటలీలో ఆటో మొబైల్ పరిశ్రమకు ప్రసిద్ధి.
- ఐరోపాలో భూ పరివేష్టిత దేశము – స్విట్జర్లాండ్. 60% ఈ దేశ భూభాం ఆల్ఫ్స్ పర్వతాలచే ఆవరించబడి ఉన్నది.
- బ్రిటీష్ ఐల్స్ అనాగ రిపబ్లిక్ ఆఫ్ ఐర్లాండ్ మరియు యునైటెడ్ కింగ్‌డమ్ (యుకె)
- గ్రేట్ బ్రిటన్ అనగా – ఇంగ్లాండ్, వేల్స్ మరియు స్కాట్‌లాండ్.
- బాల్టిక్ దేశాలు అనగా – లిథుయేనియా, లాత్వియా మరియు ఎస్తోనియా.
- రైన్ నది స్విట్జర్లాండ్‌లోని ఆల్ఫ్స్ పర్వతాలలో జన్మిస్తుంది.
- డాన్యూబ్ నది జర్మనీలో బ్లాక్ ఫారెస్ట్ పర్వతాలలో జన్మించి 8 దేశాల గుండా ప్రవహిస్తుంది. నల్ల సముద్రంలో కలుస్తుంది.
- ఓల్గా నది రష్యాలో వాల్టాస్ పీఠభూమిలో జన్మించి కాస్పియన్ సముద్రంలో కలుస్తుంది. ఐరోపాలో పొడవైన నది.
- యూరల్ పర్వతాలు (రష్యా) ఐరోపా నుండి ఆసియాను వేరు చేస్తున్నాయి.
- పైరానిస్ పర్వతాలు (ఫ్రాన్స్ మరియు స్పెయిన్‌లను వేరు చేస్తున్నాయి.
- ఆల్ఫ్స్ పర్వతాలలో (ఫ్రాన్స్) ఎత్తయిన బ్లాంక్ శిఖరం ఉంది.
- బాల్కన్ ద్వీపకల్పం నల్ల, ఏజియన్, ఏడ్రియాట్రిక్ సముద్ర జలాలచే చుట్టబడి ఉంది.
- ఐర్లాండ్‌ను పచ్చల ద్వీపము అని పిలుస్తారు.
- స్విట్జర్లాండ్‌ను ఐరోపా క్రీడా మైదానంగా పిలుస్తారు.
- ఇటలీలోని వెనిస్ నగరాన్ని ఏడ్రియాటిక్ సముద్ర మహారాణి గా పిలుస్తారు.
- ఇంగ్లాండ్‌లోని స్కాట్ లాండ్‌ను రొట్టెల దేశంగా పిలుస్తారు.
- స్కాట్‌లాండ్‌లోని అబర్దీన్‌ను నల్లరాయి నగరంగా పిలుస్తారు.
- ఇటలీలోని రోమ్‌ను శాశ్వత నగరం మరియు సప్త పర్వతముల నగరం గా పిలుస్తారు.
- జిబ్రాల్టర్ః మధ్యదరా తాళపు చెవి అంటారు.



పాదం సుధాకర్
(ఫ్యాకల్టీ)

APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

2024 ROUND UP MARCH

(గత సంచిక తరువాయి.....)

**27. ద వరల్డ్ ఎయిర్ క్వాలిటీ రిపోర్ట్ 2024 నివేదిక ప్రకారం ప్రపంచంలోనే అత్యంత కలుషిత దేశాలుగా నిలిచిన మొదటి మూడు దేశాలను గుర్తించండి?**
1. చాద్, బంగ్లాదేశ్, పాకిస్తాన్
2. పాకిస్తాన్, బంగ్లాదేశ్, భారత్
3. చాద్, పాకిస్తాన్, డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో
4. పాకిస్తాన్, భారత్, చాద్

**28. ఆంధ్ర ప్రదేశ్ స్పేస్ టెక్నాలజీ గౌరవ సలహాదారులుగా ఈ క్రింది వారిలో ఎవరిని నియమించారు?**
1. ఇస్రో మాజీ చైర్మన్ సోమనాథ్
2. సతీష్ రెడ్డి 3. సుచిత్ర, గాంధీ
4. పై వారందరూ

**29. 2023-24 సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బాలబాలికల జనన నిష్పత్తి?**
1. 1000 : 944 2. 1000:953
3. 1000 : 963 4. 1000:942

**30. కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ గణాంకాల ప్రకారం పులుల సంరక్షణ కేంద్రాల సంఖ్య ఎక్కువగా ఉన్న రాష్ట్రాలలో మొదటి స్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?**
1. మధ్యప్రదేశ్ 2. మహారాష్ట్ర
3. కర్ణాటక 4. అస్సాం

**31. రసాయన ఎరువుల దిగుమతులను తగ్గించే చర్యల్లో భాగంగా ఏ రాష్ట్రంలో రూ. 10,601 కోట్లతో యూరియా తయారీ కర్మగారాన్ని నెలకొల్పాలని కేంద్రం నిర్ణయించింది?**
1. కర్ణాటక 2. ఉత్తర్ ప్రదేశ్
3. అస్సాం 4. బీహార్

**32. ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష అభియాన్ (ూూూ) ప్రాజెక్టుకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఎన్ని కోట్ల బడ్జెట్ కు ఆమోదం తెలిపింది?**
1. రూ. 2,361 కోట్లు 2. రూ. 2,631 కోట్లు
3. రూ. 2,321 కోట్లు 4. రూ. 2, 341 కోట్లు

**33. మెక్ డొనాల్డ్స్ గ్లోబల్ ఇండియా ఆఫీసును భారత్ దేశంలో ఎక్కడ నెలకొల్పనున్నారు?**
1. హైదరాబాద్ 2. బెంగళూరు
3. ఢిల్లీ 4. ముంబై

**34. బొంగోసాగర్ -2025 నావికాదళ విన్యాసాలను ఇటీవల ఏ రెండు దేశాల మధ్య నిర్వహించడం జరిగింది?**



1. భారత్, శ్రీలంక 2. శ్రీలంక, బంగ్లాదేశ్
3. భారత్, బంగ్లాదేశ్ 4. భారత్, నేపాల్

**35. 2023-24 కాఫీ బోర్డు గణాంకాల ప్రకారం దేశంలో కాఫీ ని ఎక్కువగా ఉత్పత్తి చేస్తున్నటువంటి రాష్ట్రాలలో మొదటి మూడు స్థానాలలో ఉన్న రాష్ట్రాల జాబితాను గుర్తించండి?**
1. కేరళ, కర్ణాటక, తమిళనాడు
2. కర్ణాటక, కేరళ, తమిళనాడు
3. కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్
4. కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్

**36. ఈ క్రింది అంశాలను పరిశీలించండి?**
A. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ జోయ్ మాల్యా బాగ్చి 2025,మార్చి 17 న బాధ్యతలు చేపట్టారు.
B. ఈయన నియామకంతో సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 33 కు చేరింది
C. ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ కన్నా
పై ఇచ్చిన సమాచారం ఆధారంగా సరికానిది/ ఏది
1. A మాత్రమే 2. B మాత్రమే
3. C మాత్రమే 4. ఏదికాదు

**37. ఇటీవల భారత దేశంలో పర్యటించిన క్రిస్టోఫర్ లాక్సన్ ఏ దేశానికి చెందిన ప్రధానమంత్రి?**
1. న్యూజిలాండ్ 2. బ్రిటన్
3. ఫిన్లాండ్ 4. నెదర్లాండ్

**38. ఈ క్రింది వాటిలో సరైన అంశాలను గుర్తించండి?**
A. ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ వర్గీకరణను 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన రాష్ట్ర యూనిట్ గా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది
B. ఏ క్యాటగిరీలో రెల్లి, ఉప కులాలకు ఒక శాతం రిజర్వేషన్, బి కేటగిరీలో మాదిగ ఉప కులాలకు 6.5% రిజర్వేషన్, సీ క్యాటగిరిలో మాల ఉప కులాలకు 7.5% రిజర్వేషన్ కల్పించనున్నారు
C. ఎస్సీ వర్గీకరణకు రాజీవ్ రంజాన్ మిశ్రా నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించింది
D. కమిషన్ నివేదికపై అధ్యయనానికి నియమించిన మంత్రుల సంఘం చేసిన సిఫారసులను రాష్ట్ర మంత్రి మండలి 2025, మార్చి 17 న ఆమోదించింది.
1. A, C, D మాత్రమే
2. A, B, C మాత్రమే
3. A, B, D మాత్రమే
4. పైవన్నీ సరైనవి

**39. ఈ క్రింది అంశాలను పరిశీలించండి?**
A. స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ విగ్రహం అమెరికాలోని న్యూయార్క్ నగరంలో కలదు.దీని యొక్క ఎత్తు 305 అడుగులు
B. అమెరికాకు, ఫ్రాన్స్ దీనిని బహుకరించింది
C. స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ నీ న్యూయార్క్ నగరంలో 1886, అక్టోబర్ 28 న ఏర్పాటు చేశారు.
1. A మాత్రమే సరైంది
2. B, C మాత్రమే సరైంది
3. A, B సరికానివి4. పైవన్నీ సరైనవి

**40. ఇటీవల వార్తల్లో నిలిచిన బ్లాక్ టు బ్లూ బర్డ్ ఉపగ్రహం ఏ దేశానికి సంబంధించింది?**
1. రష్యా 2. అమెరికా
3. జపాన్ 4. ఫ్రాన్స్

**41. 2025 మహిళల వన్డే ప్రపంచ కప్ పోటీలకు ఆతిథ్యం ఇవ్వనున్న దేశం?**
1. భారత్ 2. ఆస్ట్రేలియా
3. న్యూజిలాండ్ 4. పాకిస్తాన్

**42. వయోవృద్ధుల, హక్కుల పరిరక్షణ, సంక్షేమం, పునరావాసాలకై వయోవృద్ధుల కమిషన్ చట్టం ఏర్పాటు చేయనున్నట్లు ఇటీవల ఏ రాష్ట్ర శాసనసభ సీనియర్ సిటిజెన్ల కమిషన్ బిల్లుకు ఆమోదం తెలిపింది?**
1. ఆంధ్రప్రదేశ్ 2. తమిళనాడు
3. కేరళ 4. కర్ణాటక

**43. ఇటీవల వార్తల్లో నిలిచిన పానీ టెంగాపి రాష్ట్రానికి సంబంధించిన సాంప్రదాయ వంటకం?**
1. అస్సాం 2. బీహార్
3. రాజస్థాన్ 4. పంజాబ్

**జవాబులు :**
27)1, 28)4, 29)1, 30)1, 31)3,
32)1, 33)1, 34)3,
35)2, 36)4, 37)1,
38)4, 39)4, 40)2, 41)1,
42)3, 43)1



N.Jagadeesh,
Content Writer

# ఎకానమి

APPSC, TGPSC గ్రూప్-1, 2, JL, DL

**జననీ సురక్షా యోజన : (జెఎస్‌వై)**
- ప్రారంభం : ఏప్రిల్ 12, 2005
- పేద కుటుంబాలలో సంస్థాగత ప్రసవాన్ని ప్రోత్సహించడం ద్వారా మాతా మరియు శిశు మరణాలను తగ్గించడం ఈ పథకం యొక్క ముఖ్య లక్ష్యం.
- నవజాత శిశువులు, వారి తల్లుల ఆరోగ్యానికి అవసరం అయ్యే ఖర్చుల కోసం ఈ పథకం ద్వారా వారి అకౌంట్లో నేరుగా రూ. 6,000/-లను జమ చేయబడుతుంది.
- తల్లి, పుట్టిన పిల్లలకు సరైన పోషణ, ఆర్థిక భద్రత కల్పించడం ఈ పథకం ఉద్దేశ్యం.

**జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ : (ఎన్‌ఆర్‌ఎల్‌ఎమ్)**
- ఎన్‌ఆర్‌ఎల్‌ఎమ్ అనేది పేదరిక నిర్మూలన ప్రాజెక్టు
- గ్రామీణ పేదలలో స్వయం ఉపాధిని ప్రోత్సహించడం దీని లక్ష్యం.
- ఎన్‌ఆర్‌ఎల్‌ఎమ్ 2011లో ప్రారంభించబడినది.
- దీనిని గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ అమలు చేస్తోంది.
- స్వర్ణజయంతి గ్రామీణ స్వరోజ్‌గార్ యోజనలు పునర్నిర్మించడం ద్వారా ఎన్‌ఆర్‌ఎల్‌ఎమ్‌ను ఏర్పాటు చేసారు.
- స్వయం సహాయక బృందాల అభివృద్ధిపై దృష్టి సారిస్తుంది.
- గ్రామీణ పేదలను సంఘటితం చేయటం పై దృష్టి పెడుతుంది.
- స్వయం ఉపాధికై ఋణ సదుపాయం అందిస్తుంది.
- మార్చి, 29, 2016లో ఎన్‌ఆఈఎల్‌ఎమ్ పేరును దీనదయాళ్ అంత్యోదయ యోజన - జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ (డిఎవై-ఎన్‌ఆర్‌ఎల్‌ఎమ్) గా మార్చబడింది.

**సాంద్ర వ్యవసాయ జిల్లా కార్యక్రమం (ఇంటెన్సివ్ అగ్రికల్చరల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం - ఐఏడిపి) :**
- 1960 సంవత్సరంలో ఇంటెన్సివ్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్‌లో మొదటి ప్రధాన ప్రయోగంగా ఐఎడిపి ప్రారంభించబడినది.
- వ్యవసాయ ఉత్పత్తిని పెంచడానికి 1960లో ప్రారంభించబడినది.
- ఈ కార్యక్రమాన్ని ప్యాకేజీ ప్రోగ్రాం అని కూడా పిలుస్తారు.
- వ్యవసాయ ఉత్పత్తిని పెంచి రైతుల ఆదాయాన్ని పెంచడం ముఖ్య లక్ష్యం.
- రైతులకు రుణాలు, విత్తనాలు, ఎరువులు, నీటిపారుదల మరియు ఇతర ఇన్‌పుట్‌లను అందించింది.
- శిక్షణ మరియు మార్కెటింగ్ మద్ధతుపై కూడా దృష్టిని సారించింది.
- ఈ కార్యక్రమానికి ఫోర్డ్ ఫౌండేషన్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను సమకూర్చాయి. సహకార పరపతి సంస్థలు, వాణిజ్య బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు మొదలైన మూలాల ద్వారా ఆర్థిక సహాయం అందించబడినది.
- ఐఎడిపిలో శిక్షణ ఒక కీలకమైన భాగం. రైతులు మెరుగైన మరియు ఆధునిక వ్యవసాయ పద్ధతులను సమర్ధవంతముగా ఉపయోగించుకునేలా దోహద పడింది. తద్వారా భారతదేశంలో హరితవిప్లవానికి పునాది వేసింది.
- సాధారణంగా ప్యాకేజీ కార్యక్రమంగా పిలువబడే ఐఎడిపి 1960-61లో మూడు జిల్లాలలో,



1962-63లో నాలుగు జిల్లాలలో ప్రారంభించ బడినది. ఈ ఏడు జిల్లాలు క్రింది విధముగా ఉన్నాయి.
1. తంజావూరు - తమిళనాడు
2. పశ్చిమ గోదావరి - ఆంధ్రప్రదేశ్
3. షహబాద్ - బీహార్
4. రాయ్‌పూర్ - మధ్యప్రదేశ్
5. అలీఘర్ - ఉత్తరప్రదేశ్
6. లూథియానా - పంజాబ్
7. పాలి - రాజస్థాన్

- ఈ కార్యక్రమం ద్వారా వరి, గోధుమ, మొక్కజొన్న పంటల దిగుబడి గణనీయంగా పెరిగింది.

**సాంద్ర వ్యవసాయ ప్రాంతాల కార్యక్రమం (ఇంటెన్సివ్ అగ్రికల్చరల్ ఏరియా ప్రోగ్రామ్ - ఐఎఎపి) :**
- ఐఎఎపి అనగా ఇంటెన్సివ్ అగ్రికల్చరల్ ఏరియా ప్రోగ్రామ్.

1964లో ప్రారంభించబడినది.
- మెరుగైన పద్ధతులు, మరియు భౌతిక, సామాజిక మరియు సంస్థాగత కారకాల కలయిక ద్వారా వ్యవ సాయ ఉత్పత్తిని పెంచడం కార్యక్రమ ముఖ్య లక్ష్యం.
- దేశంలోని సాగు విస్తీర్ణంలో 20-25% వరకు ఇంటెన్సివ్ వ్యవసాయ అభివృద్ధి కిందకు తీసుకురావ టానికి ఈ కార్యక్రమం రూపొందించబడినది.
- గోధుమలు, వరి, మినుములు, పత్తి, చెరకు, బంగాళదుంపలు, పప్పులు మొదలైన పంటలపై దృష్టి సారించింది.
- ఐఎడిపి విజయవంతం అయినందున దీనిని 114 జిల్లాలకు విస్తరించి ఐఎఎపిగా మార్చబడింది. ఈ పథకంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఏడు జిల్లాలను ఎంపిక చేసారు. అవి

1. కరీంనగర్, 2. వరంగల్
(3) మహబూబ్‌నగర్
(4) తూర్పుగోదావరి
(5) పశ్చిమ గోదావరి
(6) కృష్ణ
(7) గుంటూరు.



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

# డియస్సీ టెట్ ప్రత్యేకం సాంఘికశాస్త్రం




**కొత్త రాజ్యాలు - రాజులు**

- కొత్త రాజ్యాల ఏర్పాటు జరిగినది : 7వ శకం తర్వాత
- రాష్ట్ర కూటులు వీరి సామంతులు : చాళుక్యులు
- రాష్ట్ర కూటులలో ముఖ్యుడు : దంతి దుర్గుడు
- దంతి దుర్గుడు ఈ క్రతువు అనంతరం సింహాసనమధిష్టించెను : హిరణ్యగర్భ (బంగారుగర్భం)
- రాజ్యాలను పాలించిన రాజులు : కదంబ మయూరశర్మ, కర్ణాటక, గుర్జర ప్రతిహార హరిశ్చంద్రుడు, గుజరాత్
- శాసనాలలో మొదట పేర్కొనే భాగం : ప్రశస్తి
- ప్రశస్తిలో తెలుపబడే అంశాలు : పాలకుల కుటుంబం, పూర్వపు రాజులు, వారికాలం, ఘనతలు, విజయాలు
- ప్రతిహార రాజైన నాగభట్టు విజయాలను వర్ణించిన శాసనం : గ్వాలియర్ శాసనం (మధ్యప్రదేశ్)
- నాగభట్టు ఓడించిన రాజ్యాలు : సైంధవులు (సింధు), ఆంధ్ర, విదర్భ (మహారాష్ట్రలోని భాగం), కళింగ (ఒడిశాలోని భాగం), వంగ (బెంగాల్‌లోని భాగం), అధర్త (గుజరాత్‌లోని భాగం), మాళ్వ (మధ్యప్రదేశ్‌లోని భాగం), కిరాట (వనవాసులు), తురుష్క (టర్కులు), వత్స, మత్స, భక్రాయునుడు (కభోజ్) రాజును
- కాశ్మీరు రాజుల చరిత్రపై పద్యం రాసినది : కల్హణుడు (సంస్కృతంలో రాసెను)
- కనోజ్ ప్రాంతంపై నియంత్రణ కోసం పోరాడిన రాజవంశాలు : గుర్జర ప్రతిహారులు, రాష్ట్ర కూటులు, పాలవంశం
- త్రైపాక్షిక పోరాటం అనగా : కనోజ్ కోసం గుర్జర ప్రతిహారులు, రాష్ట్రకూటులు, పాలవంశం మధ్య జరిగిన యుద్ధం.
- సా.శ. 9947-1030 వరకు ఆఫ్ఘనిస్తాన్ పాలకుడు : గజనీ మహ్మద్
- గజనీ మహ్మద్ రాజ్య విస్తరణ : ఆసియా, ఇరాన్, భారత ఉపఖండం.
- గజనీ మహ్మద్ దోచుకున్న దేవాలయం : గుజరాత్‌లోని సోమనాథ దేవాలయం
- దోచుకున్న సంపదతో నిర్మించిన నగరం : గజనీ (రాజధాని)
- గజనీ మహ్మద్ భారత ఉపఖండం గురించి రచనలు చేసే పనిని అప్పగించబడినది : అల్ బెరూని
- అల్ బెరూని రచన : కితాబ్ ఉల్ హింద్ అరబిక్)

**చౌహానులు :**

- చౌహానులు/చహమనులు పాలించిన ప్రాంతాలు : ఢిల్లీ, అజ్మీర్
- చౌహానులను ఎదిరించిన వారు : గుజరాత్‌లోని చాళుక్యులు, పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లోని గహద్వాలులు
- మహ్మద్ ఘోరీని ఓడించినది : పృథ్వీరాజ్ చౌహాన్ (1191)
- పృథ్వీరాజ్ చౌహాన్‌ను ఓడించినది : మహ్మద్ ఘోరీ (1192)

**చోళులు :**

- చోళులు వీరి సామంతులు : పల్లవులకు
- పల్లవుల రాజధాని : కాంచిపురము
- పల్లవులకు సామంతులైన ముత్తరాయర్ కుటుంబం చేజిక్కించుకున్న ప్రాంతం : కావేరీ డెల్టా
- ముత్తరాయర్‌కు చెందిన డెల్టా ప్రాంతాన్ని ఆక్రమించినది : ఉరయూర్‌కు చెందిన విజయాలయుడు (చోళుడు)
- విజయాలయుడు నిర్మించిన నిర్మాణాలు : తంజావూరు పట్టణం, నిశుంభసూదిని దేవాలయం
- ఏ రాజ్యాలు చోళుల రాజ్యంలో అంతర్భాగం అయినవి : పాండ్య, పల్లవ
- చోళులలో శక్తివంతుడైన రాజు : మొదటి రాజరాజు (సాశ 985)
- మొదటి రాజరాజు కుమారుడు : రాజేంద్రుడు-1

రాజేంద్రుడు -1 యొక్క విధానాలు :

- తండ్రివిధానాలను కొనసాగించెను.
- గంగలోయ, శ్రీలంక, ఆగ్నేయాసియాలను ఆక్రమించెను.
- నౌకాదళాన్ని అభివృద్ధి చేసెను.
- చోళుల శిల్పకళ చాలావరకు : కాంస్య శిల్పకళ
- గంగైకొండ చోళపురం దేవాలయం నిర్మించినది : మొదటి రాజరాజు, మొదటి రాజేంద్రుడు
- చోళుల వ్యవసాయాభివృద్ధికి చేపట్టిన చర్యలు : అడవులను నరికి వ్యవసాయ భూములుగా మార్చడం, కట్టలు కట్టడం, కాలువల నిర్మాణం, బావులు, చెరువులు త్రవ్వకం.
- చోళుల రాజ్య విభజన : రాజ్యం, మండలాలు, వలనాడులు, నాడులు, ఊరు
- ఊరు అనగా : రైతుల స్థిర నివాసాలు
- నాడులు పాలనా వ్యవహారాలను చూసేది : వెల్లాల రైతులు
- కేంద్రస్థాయిలో ముఖ్యమైన బాధ్యతలను వీరికిచ్చేవారు : ముువ్వంద కీలక (ముగ్గురు రాజులకు సేవలనందించే రాజు) అరయార్ (ముఖ్యుడు)
- కావేరీ నదీలోయలో బ్రాహ్మణులు స్థిరపడటానికి కారణం : చోళుల బ్రహ్మదియాలు/భూదానాలు
- నగరం అనునది : వర్తక సంఘం
- ప్రతి బ్రహ్మదీయం వీరి సంరక్షణలో ఉండేది : సభ
- 'సభ' నిర్వహణ గురించి తెలియజేయు శాసనం : ఉత్తరమేరూర్ శాసనం (చెంగల్పట్టు జిల్లా)
- సభయొక్క సభ్యుల ఎంపిక : లాటరీ పద్ధతిలో
- చోళుల కాలంలో సామాన్యుల గురించి తెలియజేసినది : పెరియపురాణం (తమిళభాష)
- ఉత్తరమేరూర్ శాసనం ప్రకారం 'సభ' సభ్యులకు ఉండవలసిన అర్హతలు : పన్ను చెల్లించే భూమిని కలిగి ఉండాలి, సొంత ఇల్లు కలిగి ఉండాలి, 35-70 సం.ల మధ్య ఉండాలి, వేదాలను తెలుసుకొని ఉండాలి, పాలనా విషయాలు బాగా తెలిసనవారై ఉండాలి, నిజాయితీగా ఉండాలి, 3సం.లు ఒక కమిటీ సభ్యుడైతే అనర్హుడు, గతంలో లెక్కలు చూపాలి, బంధువులు పోటీ చేయకూడదు.

**ప్రాంతీయ రాజ్యాల ఆవిర్భావం**

**కాకతీయులు**

- మొదటిసారిగా తెలుగు గ్రంథాలు వీరి కాలంలో రాయబడినవి - కాకతీయులు
- మొదటి తెలుగు పద్యకావ్యం - శ్రీమదాంధ్ర మహాభారతం
- శ్రీమదాంధ్ర మహాభారతంను రచించినది - కవిత్రయం
- కవిత్రయంలోని కవులు - నన్నయ, తిక్కన, ఎర్రప్రగడ
- కవిత్రయం ఏ కాలానికి చెందిన వారు - సా.శ 1000-1400



- కాకతీయుల చరిత్రకు ఆధారాలు -
  1) ప్రతాపరుద్ర యశోభూషణం - విద్యనాథుడు
  (2) క్రీడాభిరామం - వినుకొండ వల్లభరాయుడు
  (3) ప్రతాపరుద్ర చరిత్ర - ఏకామ్రనాథుడు
- కాకతీయుల మూల పురుషుడు - దుర్జయ
- కాకతీయులను ఆంధ్రరాజులుగా కీర్తించుటకు కారణం - తెలుగుకు ఇచ్చిన ప్రాధాన్యత
- తెలుగుభాష మాట్లాడే ప్రస్తుత కోస్తా, తెలంగాణ, రాయలసీమ ప్రాంతాన్ని ఒకే ఛత్రం కిందకి తెచ్చిన రాజులు - కాకతీయులు
- కాకతీయులు వీరి సామంతులు - రాష్ట్రకూటులు, చాళుక్యులకు
- మొదట కాకతీయులు నిర్వహించిన పదవులు - గ్రామపెద్ద (రట్టడి)
- ఎవరి పతనానంతరం కాకతీయులు స్వతంత్ర పాలకులుగా ఆవిర్భవించారు? - చాళుక్యులు
- రాజధానిని హన్మకొండ నుండి ఓరుగల్లుకు మార్చినది - రుద్రదేవుడు
- హన్మకొండలో వేయి స్తంభాల దేవాలయాన్ని నిర్మించినది - రుద్రదేవుడు
- ఓరుగల్లు కోటలోని రాతికోట మధ్యలో గల నిర్మాణాలు - రాజధాని, నగరభవనాలు, రాజాంతఃపురం
- కోట మధ్యలో గల దేవాలయం - స్వయంభూ శివాలయం.
- రుద్రమదేవి పాలనా కాలం - 1262-1289 (27సం.లు)
- రుద్రమదేవి రాజ్యాన్ని సందర్శించిన ఇటలీ యాత్రికుడు - మార్కోపోలో
- శాసనాలలో రుద్రమదేవి ఈ విధంగా కీర్తించబడినది - రుద్రదేవ మహారాజుగా
- ఢిల్లీని పాలించిన మహిళా పాలకురాలు - రజియా సుల్తానా
- రుద్రమదేవి మరణం - చందుపట్ల యుద్ధంలో కాయస్త అంబదేవుని చేతిలో (నల్గొండ)
- రుద్రమదేవి, ప్రతాపరుద్రుడు సైన్యంను పోషించి రాజుకు సహకరించుటకు చేపట్టిన విధానం - నాయంకర విధానం
- కాకతీయుల కాలంలో దేవాలయ నిర్మాణానికి దానాలిచ్చిన స్త్రీలు - ముప్పాంబ, మైలాంబ
- కాకతీయులు అత్యధిక పన్నులు వేసి ఆదాయం సమకూర్చుకున్న రంగం - వర్తకం
- మోటుపల్లి అభయశాసనం వేసింది - గణపతి దేవుడు
- ఢిల్లీ సుల్తాన్ రాజ్య స్థాపన - 1190
- ఢిల్లీ సుల్తాన్‌ల జన్మస్థానం - టర్కీ
- కాకతీయ రాజ్యం ముగింపు - 1323 ప్రతాపరుద్రుని మరణం (మహ్మద్‌బిన్ తుగ్లక్)

**విజయనగర రాజులు**

- విజయనగరం అనగా - విజయాల నగరం
- విజయనగరం నిర్మించబడిన ప్రాంతం - కర్ణాటకలోని తుంగభద్రానది ఒడ్డున
- విజయనగర సామ్రాజ్య స్థాపన వీరిచే గావించబడినది - హరిహర రాయలు, బుక్కరాయలు
- ఎవరి ఆశీస్సులతో విజయనగర సామ్రాజ్యం స్థాపించబడినది - విద్యారణ్య స్వామి ఆశీస్సులతో
- విజయనగర సామ్రాజ్యం స్థాపన - 1336 సా.శ
- విజయనగర సామ్రాజ్యం ఎన్ని సంవత్సరాలు వర్ధిల్లింది - 300 సం.లు.
- విజయనగర సామ్రాజ్యాన్ని పాలించిన వంశాలు - సంగమ, సాలువ, తులువ, అరవీటి
- విజయనగర రాజులు ఆధరించిన భాషలు - కన్నడ, తెలుగు
- తెలుగు భాషకు సముచిత ప్రాధాన్యత ఇచ్చినది - శ్రీకృష్ణ దేవరాయలు
- తుంగభద్ర నదికి ఉత్తరంగా వెలసిన రాజ్యాలు - బహుమనీ రాజ్యాలు
- బహుమనీ రాజ్య ముఖ్య పట్టణం - గుల్బర్గా
- బహుమనీ సామ్రాజ్యం ఎన్ని రాజ్యాలుగా విడిపోయింది - 5 చిన్న రాజ్యాలుగా (1489 - 1520)
- 5 చిన్న రాజ్యాలలో పెద్ద రాజ్యాలు - బీజాపూర్, గోల్కొండ
- బహుమనీ రాజ్యాలను పాలించినది - ఇరాన్, అరేబియా యూదులు
- విజయనగర సామ్రాజ్యాన్ని సందర్శించిన విదేశీ యాత్రికులు - నికోల్ కాంటి, ఇటలీ (సా.శ. 1420), అబ్దుల్ రజాక్, పర్షియా (సా.శ. 1443), డొమింగో ఫేజ్, పోర్చుగీసు (సా.శ. 1520), న్యూనిజ్, పోర్చుగీసు(సా.శ. 1537). వీరి రచనల వల్లనే విజయనగర చరిత్రకు సంబంధించిన సమాచారం తెలుస్తుంది.



దుర్శెట్టి రాజశేఖర్, MA BEd
Sr. ఫాకల్టీ
కొమురం భీమ్ స్టడీ సర్కిల్,
ఆసిఫాబాద్.

# Previovs Paper

# APPSC Group-2 Mains
# జనరల్ స్టడీస్ పేపర్-1

(గత సంచిక తరువాయి.....)

**99. ఇండియన్ యూనియన్‌ను కేంద్రీకృత ధోరణితో కూడిన సమాఖ్యగా ఎవరు అభివర్ణించారు?**
1. ఐవర్ జెన్నింగ్స్ 2. కె.సి. వేర్
3. జవహర్‌లాల్ నెహ్రూ 4. హెచ్.వి. కామత్

**100. భారత సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను పెంచే అధికారం ఎవరికి ఉంది?**
1. లా కమిషన్ 2. భారత రాష్ట్రపతి
3. పార్లమెంట్ 4. కొలీజియం

**101. క్రింది రాజకీయ పార్టీలను వాటి స్థాపన యొక్క కాలక్రమానుసారంగా అమర్చండి.**
ఎ. సమాజ్ వాదీ పార్టీ
బి. ద్రవిడ మున్నేట్ర కళగం
సి. బహుజన్ సమాజ్ పార్టీ
డి. తెలుగుదేశం పార్టీ
1. బి,డి,సి,ఎ 2. డి,బి,సి,ఎ
3. బి,డి,ఎ,సి 4. బి,ఎ,డి,సి

**102. సమాచారహక్కు చట్టంలోని నిబంధనల ప్రకారము రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్‌ను క్రింది వారిలో ఎవరితో కూడిన కమిటీ సిఫార్సులపై గవర్నర్ నియమిస్తారు.**
ఎ. సంబంధిత రాష్ట్ర ముఖ్యమంత్రి
బి. సంబంధిత రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి
సి. రాష్ట్ర అసెంబ్లీలోని ప్రతిపక్ష నాయకుడు
డి. ముఖ్యమంత్రి నామినేట్ చేసిన క్యాబినేట్ మంత్రి
1. ఎ,బి,సి మరియు డి
2. ఎ,సి మరియు డి
3. ఎ,బి మరియు సి
4. బి,సి మరియు డి

**103. క్రింది వాటిలో ఏది భారత రాజ్యాంగంలోని సమాఖ్య సూత్రాలను ఉల్లంఘిస్తుంది?**
ఎ. గవర్నర్ కార్యాలయం బి. కేంద్ర సేవలు
సి. కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ కార్యాలయం
డి. అత్యవసర అధికారాలు
1. ఎ,బి,సి మరియు డి 2. ఎ,సి మరియు డి
3. ఎ మరియు డి మాత్రమే 4. ఎ మాత్రమే

**104. జాబితా-1ని జాబితా -2తో సరిపోల్చండి.**

| జాబితా-1 (విషయం) | జాబితా-2 (జాబితా) |
|---|---|
| ఎ. హైకోర్టుల వ్యవస్థ | 1. ఉమ్మడి జాబితా |
| బి. ఖనిజ హక్కులపై పన్నులు | 2. యూనియన్ జాబితా |
| సి. విద్య | 3. రాష్ట్ర జాబితా |


కోడ్‌లు :
1. ఎ-2,బి-3,సి-1 2. ఎ-3,బి-2,సి-1
3. ఎ-2,బి-1,సి-3 4. ఎ-1,బి-2,సి-3

**105. క్రింది ఏ చట్టం ద్వారా బెంగాల్ గవర్నర్ జనరల్ భారత గవర్నర్ జనరల్‌గా నియమించబడ్డారు.**
1. 1853 చార్టర్ చట్టం
2. 1793 చార్టర్ చట్టం
3. 1833 చార్టర్ చట్టం
4. 1858 భారత ప్రభుత్వ చట్టం.

**106. లోక్‌పాల్ మరియు లోకాయుక్త చట్టం 2013 ఎప్పుడు అమలులోకి వచ్చింది?**
1. 1 జనవరి 2014 2. 16 జనవరి 2014
3. 17 డిసెంబరు 2013 4. 1 డిసెంబరు 2013

**107. రాష్ట్ర జాబితాలో పేర్కొనబడిన విషయాలపై పార్లమెంటు ఈ క్రింది సందర్భాలలో చట్టాలు చేయవచ్చు.**
ఎ. రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాల అభ్యర్థనపై
బి. రాజ్యసభలో హాజరై మరియు ఓటింగ్ చేస్తున్న సభ్యులలో కనీసం మూడింట రెండొంతుల మంది తీర్మానాన్ని ఆమోదించి జాతీయ ప్రయోజనాల దృష్ట్యా ఈ అంశంపై చట్టాలు చేయడానికి పార్లమెంటుకు అధికారం ఇచ్చినపుడు
సి. అంతర్జాతీయ ఒప్పందాల ప్రకటన
డి. లోక్‌సభలో హాజరై మరియు ఓటింగ్ చేస్తున్న సభ్యులలో కనీసం మూడింట రెండొంతుల మంది తీర్మానాన్ని ఆమోదించి జాతీయ ప్రయోజనాల దృష్ట్యా ఈ అంశంపై చట్టాలు చేయడానికి పార్లమెంటుకు అధికారం ఇచ్చినపుడు
1. ఎ,బి,సి మరియు డి
2. ఎ, బి మరియు డి మాత్రమే
3. ఎ,బి మరియు సి మాత్రమే
4. ఎ మరియు సి మాత్రమే

**108. ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా 11వ ప్రాథమిక విధి జోడించబడింది?**
1. 86వ రాజ్యాంగ సవరణ చట్టం, 2001 2 . 86వ రాజ్యాంగ సవరణ చట్టం, 2002
3. 96వ రాజ్యాంగ సవరణ చట్టం, 2001 4 . 96వ రాజ్యాంగ సవరణ చట్టం, 2002




**109. వాదన(ఎ) - యుపిఎస్‌సి భారతదేశంలో సెంట్రల్ రిక్రూటింగ్ ఏజెన్సీ**
**కారణం (ఆర్) - ఇది స్వతంత్ర నియామక రాజ్యాంగ సంస్థ**
1. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజము మరియు (ఆర్), (ఎ) యొక్క సరైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజము కాని (ఆర్), (ఎ)యొక్క సరైన వివరణ కాదు.
3. (ఎ) నిజం, కాని (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు, కాని (ఆర్) నిజం.

**110. వాదన (ఎ) - 73వ రాజ్యాంగ సవరణ చట్టం దేశంలో అట్టడుగు ప్రజాస్వామిక సంస్థల పరిణామంలో ఒక ముఖ్యమైన మైలురాయి.**
**కారణం (ఆర్) - ఈ చట్టం పంచాయితీ రాజ్ సంస్థలను రాజ్యాంగంలోని న్యాయపరిధిలోకి తీసుకొచ్చింది.**
1. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజము మరియు (ఆర్), (ఎ) యొక్క సరైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజము కాని (ఆర్), (ఎ)యొక్క సరైన వివరణ కాదు.
3. (ఎ) నిజం, కాని (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు, కాని (ఆర్) నిజం.

**111. వాదన (ఎ) - అఖిల భారత సర్వీసులు రాజ్యాంగంలోని సమాఖ్య సూత్రాన్ని మరియు రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని ఉల్లంఘిస్తాయి.**
**కారణం (ఆర్) - అఖిల భారత సర్వీసు అధికారులు కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారము నిర్వహించబడతారు. మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు వారిపై పూర్తి నియంత్రణ ఉండదు.**
1. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజము మరియు (ఆర్), (ఎ) యొక్క సరైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజము కాని (ఆర్), (ఎ)యొక్క సరైన వివరణ కాదు.
3. (ఎ) నిజం, కాని (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు, కాని (ఆర్) నిజం.

**112. వాదన (ఎ) - నీతి ఆయోగ్ రాజ్యాంగేతరమైన సలహా సంస్థ**
**కారణం (ఆర్) - గ్రామ స్థాయిలో విశ్వసనీయమైన ప్రణాళికలను రూపొందించడానికి యంత్రాంగాలను అభివృద్ధి చేయడం మరియు ప్రభుత్వ ఉన్నత స్థాయిలలో వీటిని క్రమంగా సమీకరించడం నీతి ఆయోగ్ యొక్క లక్ష్యాలలో ఒకటి.**
1. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజము మరియు (ఆర్), (ఎ) యొక్క సరైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజము కాని (ఆర్), (ఎ)యొక్క సరైన వివరణ కాదు.
3. (ఎ) నిజం, కాని (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు, కాని (ఆర్) నిజం.

**113. వాదన (ఎ) - ఆర్టికల్ 263 రాష్ట్రాల మధ్య మరియు కేంద్రం మరియు రాష్ట్రాల మధ్య సమన్వయం కోసం ఒక అంతర్ రాష్ట్ర కౌన్సిల్ ఏర్పాటుకు సంబంధించినది.**
**కారణం (ఆర్) - ఇంటర్-స్టేట్ కౌన్సిల్ ఏర్పాటు కోసం రాజమన్నార్ కమిటీ బలమైన వాదన చేసింది.**
1. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజము మరియు (ఆర్), (ఎ) యొక్క సరైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) రెండూ నిజము కాని (ఆర్), (ఎ)యొక్క సరైన వివరణ కాదు.
3. (ఎ) నిజం, కాని (ఆర్) తప్పు.
4. (ఎ) తప్పు, కాని (ఆర్) నిజం.

**114. క్రింది వాటిలో రాష్ట్రపతిచే విధించబడ్డ జాతీయ ఎమర్జెన్సీ సరైన పర్యవసానాలు ఏది(వి)?**
ఎ. కేంద్రం మరియు రాష్ట్రాల మధ్య రాజ్యాంగబద్ధమైన ఆర్థిక పంపిణీని రాష్ట్రపతి సవరించగలరు.
బి. ఏదైనా విషయంపై రాష్ట్రానికి కార్యనిర్వాహక ఆదేశాలు ఇవ్వడానికి కేంద్రానికి అర్హత ఉంటుంది.
సి. రాష్ట్రపతి పౌరుల అన్ని ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేయవచ్చు.
1. ఎ మరియు బి మాత్రమే 2. బి మరియు సి మాత్రమే 3. ఎ మాత్రమే 4 . ఎ,బి మరియు సి

**115. క్రింది ప్రకటనలలో ఏది(వి) సరైనది(వి)?**
ఎ. పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ (పిఐఎల్) ని సోషల్ యాక్షన్ లిటిగేషన్ అని కూడా అంటారు.
బి. పిల్ అనేది న్యాయపరమైన నియంత్రణ యొక్క ఫలితం.
సి. జస్టిస్ వి.ఆర్. కృష్ణయ్యర్ మరియు పి.ఎన్. భగవతి పిల్ అనే భావనకు మార్గదర్శకులు.
1. ఎ మరియు సి మాత్రమే
2. ఎ,బి మరియు సి
3. ఎ మరియు బి మాత్రమే
4. బి మరియు సి మాత్రమే

**116. క్రింది వాటిలో ఏది కేంద్రం-రాష్ట్ర సంబంధాలపై కాదు?**
1. సర్కారియా కమిషన్
2. ఇంద్రజిత్ గుప్తా కమిటీ
3. రాజ్‌మన్నార్ కమిటి
4. ఎమ్.ఎమ్. పూంచి కమిషన్

**117. క్రింది వాటిలో ఏది ఒక రాజకీయ పార్టీ జాతీయ పార్టీగా గుర్తించబడటానికి షరతు కాదు?**
1. ఆ పార్టీ కనీసం మూడు రాష్ట్రాల నుండి లోక్‌సభలో రెండు శాతం సీట్లను గెలుచుకోవాలి.
2. ఆ పార్టీ లోక్‌సభ లేదా శాసనసభలకు జరిగే సార్వత్రిక ఎన్నికలలో ఏదైనా నాలుగు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాలలో చెల్లుబాటు అయ్యే ఓట్లలో, ఆరుశాతం ఓట్లు పొందాలి మరియు ఏదైనా రాష్ట్రం లేదా రాష్ట్రాల నుండి నాలుగు లోక్‌సభ స్థానాలను గెలుచుకోవాలి.
3. ఏదైనా నాలుగు రాష్ట్రాల్లో రాష్ట్ర పార్టీగా గుర్తింపు పొందాలి.
4. ప్రైవేట్ కావు.

**118. 73వ రాజ్యాంగ సవరణ చట్టానికి సంబంధించి ఏది(వి) సరైనది(వి) కావు?**
ఎ. 18 ఫంక్షనల్ అంశాలను పంచాయితీల పరిధిలో ఉంచారు.
బి. నాగాలాండ్, మేఘాలయ, మిజోరాం రాష్ట్రాలకు ఈ చట్టం వర్తించదు.
సి. పంచాయితీల ఎన్నికల వ్యవహారాల్లో కోర్టుల జోక్యాన్ని చట్టం నిషేధిస్తుంది.
డి. ఈ చట్టం ప్రకారం బీసీలకు సీట్ల రిజర్వేషన్ తప్పనిసరి నిబంధన.
1. ఎ మరియు డి మాత్రమే
2. ఎ,బి మరియు డి మాత్రమే
3. ఎ మరియు బి మాత్రమే
4. ఎ,సి మరియు డి మాత్రమే.

**119. రాష్ట్రపతి ఎన్నుకొనే ఎలక్టోరల్ కాలేజీలో ఎవరు ఉంటారు?**
ఎ. పార్లమెంటు ఉభయ సభలకు నామినేటెడ్ సభ్యులు.
బి. పార్లమెంటు ఉభయ సభలకు నామినేటెడ్ సభ్యులు.
సి. అన్ని రాష్ట్రాల శాసనసభకు ఎన్నికైన సభ్యులు.
డి. అన్ని రాష్ట్రాల శాసనసభకు నామినేట్ చేయబడిన సభ్యులు.
ఇ. ఢిల్లీ ఎన్‌సిటి మరియు పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతం యొక్క శాసన సభలకు ఎన్నికైన సభ్యులు.
1. ఎ,బి,సి,డి మరియు ఇ 2. ఎ,బి,సి మరియు డి
3. ఎ,సి మరియు ఇ 4. ఎ మరియు సి

**120. క్రింది వాటిలో ఏ రాజ్యాంగ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమైనది మరియు చెల్లదని సుప్రీంకోర్టు 2015లో ప్రకటించింది?**
1. 96వ రాజ్యాంగ సవరణ చట్టం
2. 100వ రాజ్యాంగ సవరణ చట్టం
3. 97వ రాజ్యాంగ సవరణ చట్టం
4. 99వ రాజ్యాంగ సవరణ చట్టం

**జవాబులు :**

| | | | | |
|---|---|---|---|---|
| 99) 1, | 100) 3, | 101) 1, | 102) 2, | 103) 2, |
| 104) 1, | 105) 3, | 106) 2, | 107) 3, | 108) 2, |
| 109) 2, | 110) 1, | 111) 1, | 112) 2, | 113) 2, |
| 114) 1, | 115) 1, | 116) 2, | 117) 4, | 118) 1, |
| 119) 3, | 120) 4 | | | |

# APPSC, TSPSC
## గ్రూప్-1, గ్రూప్-2, JL, DL




**భారత రాజ్యాంగం భాగాలు:**

**రాజ్యాంగ పరిషత్ కు ప్రాతినిధ్యం వహించిన తెలుగు వారు:-**

- టంగుటూరి ప్రకాశం, నీలం సంజీవరెడ్డి, పట్టాభి సీతారామయ్య, దుర్గాబాయి దేశ్ముఖ్, కళా వెంకట్రావు, కల్లూరు సుబ్బారావు, మోటూరు కృష్ణారావు, సి. దానయ్య, ఎన్.జి.రంగా .

**రాజ్యాంగ పరిషత్ కు ఎన్నికైన కొందరు ప్రముఖులు:-**

- జాతీయ కాంగ్రెస్ పార్టీ -జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ .
- అఖిల భారత కార్మిక వర్గం -బాబు జగ్జీవన్ రామ్ .
- అఖిల భారత ముస్లిం లీగ్ - మహమ్మద్ అలీ జిన్నా.
- అఖిల భారత షెడ్యూల్ కులాలు -డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.
- అఖిల భారత మహిళా సంఘం -హంస మెహతా, సరోజినీ నాయుడు.
- జమీందారుల మహా సంఘం -దర్భంగా మహారాజా.
- అఖిలభారత హిందూ మహాసభ -శ్యాం ప్రసాద్ ముఖర్జీ, ఎమ్మార్ .జయకర్.
- ఆంగ్లో ఇండియన్లు -ఫ్రాంక్ ఆంథోని.
- ముస్లిం వర్గం -సయ్యద్ సదుల్లా, మౌలానా అబుల్ కలామ్.
- మైనార్టీ వర్గం -హెచ్ .సి. ముఖర్జీ
- పార్సీ వర్గం -హెచ్పి .మోడీ.
- సిక్కు వర్గం -సర్దార్ బలదేవ్ సింగ్ ,హుకుం సింగ్.

**రాజ్యాంగ పరిషత్ సభ్యుల సంఖ్య:-**


- 1946లో అనగా ప్రారంభంలో రాజ్యాంగ పరిషత్ లోని మొత్తం సభ్యుల సంఖ్య - 389

**రాజ్యాంగ పరిషత్ లో ప్రాంతాలవారీగా కేటాయించిన స్థానాలు.**

- 11 బ్రిటిష్ పాలిత రాష్ట్రాలకు 292 స్థానాలు కేటాయించారు.
- నాలుగు బ్రిటిష్ కేంద్ర పాలిత రాష్ట్రాలకు 4 స్థానాలు కేటాయించారు.
- భారతదేశంలో గల స్వదేశీ సంస్థానాలకు రాజ్యాంగ పరిషత్ లో కేటాయించిన స్థానాలు - 93.

**భారత రాజ్యాంగం వివిధ దేశాల నుండి స్వీకరించిన అంశాలు.**

- భారత ప్రభుత్వ చట్టం 1935:- కేంద్ర రాష్ట్ర




సంబంధాలు, గవర్నర్ విచక్షణ అధికారాలు, ఫెడరల్ న్యాయస్థానం, అత్యవసర పరిస్థితికి సంబంధించిన విశేషాలు, పబ్లిక్ సర్వీస్ కమిషన్లు, పరిపాలన విషయాలు, సమాఖ్య వ్యవస్థ, రాష్ట్రపతి పాలన.

- **బ్రిటిష్ రాజ్యాంగం:-**
  పార్లమెంటరీ ప్రభుత్వ విధానం, ద్విసభా విధానం, శాసన సభ్యుల హక్కులు, కేబినెట్ ప్రభుత్వం, ఎన్నికల వ్యవస్థ, శాసన నిర్మాణ ప్రక్రియ, స్పీకర్, డిప్యూటీ స్పీకర్, కంప్రోటలర్ & ఆడిటర్ జనరల్, అటార్నీ జనరల్, సమన్యాయ పాలన, ఏక పౌరసత్వం, రిట్లు జారీ చేసే విధానం, సమీకృత ఏకీకృత న్యాయ వ్యవస్థ, దేశాధిపతి నామమాత్రపు అధినేతగా వ్యవహరించడం, దిగువ సభ ఆధిక్యత, మంత్రి మండలి దిగువ సభకు బాధ్యత వహించడం.
- **అమెరికా రాజ్యాంగం:-**
  నికిత రాజ్యాంగం, ప్రాథమిక హక్కులు, రాజ్యాంగ ఆధిక్యత, ప్రవేశిక, న్యాయ సమీక్ష అధికారం, స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన న్యాయశాఖ, రాష్ట్రపతి ని తొలగించే మహాభియోగ తీర్మానం, న్యాయమూర్తుల తొలగింపు, ఉపరాష్ట్రపతి పదవి, వాణిజ్య ,వ్యాపార లావాదేవీలు, అంతర్ రాష్ట్ర వ్యాపారం, రాజ్యాంగ సవరణ ప్రక్రియల్లో రాష్ట్రాలు పాల్గొనడం, దేశాధి నేత పేరు మీద పరిపాలనను నిర్వహించడం.
- **ఆస్ట్రేలియా రాజ్యాంగం:-**
  ఉమ్మడి జాబితా, ఉభయ సభ సంయుక్త సమావేశం, స్వేచ్ఛ ,వాణిజ్య వ్యాపార చట్టాలు.
- **దక్షిణ ఆఫ్రికా రాజ్యాంగం:-**
  రాజ్యాంగ సవరణ పద్ధతి, రాజ్యసభ సభ్యుల ఎన్నిక.
- **రష్యా రాజ్యాంగం:-**
  ప్రాథమిక విధులు, సామ్యవాద సూత్రాలు, రాజ్యాంగ ప్రవేశికలో సామాజిక, ఆర్థిక ,రాజకీయ న్యాయం. దీర్ఘకాలిక ప్రణాళిక.
- **ఐర్లాండ్ రాజ్యాంగం:-**
  ఆదేశిక సూత్రాలు, రాజ్యసభకు సభ్యుల నామినేట్ చేసే విధానం, నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతి, రాష్ట్రపతి ఎన్నిక.
- **జపాన్ రాజ్యాంగం:-**
  జీవించే హక్కు, చట్టం నిర్ధారించిన పద్ధతి.
- **కెనడా రాజ్యాంగం:-**
  అవశిష్ట అధికారాలు కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వడం. రాష్ట్రపతి సుప్రీంకోర్టు సలహాలు కోరడం, బలమైన కేంద్రం గల సమాఖ్య, కేంద్రం ద్వారా గవర్నర్ల నియామకం, సుప్రీంకోర్టు సలహా రూపక పరిధి.
- **జర్మనీ రాజ్యాంగం:-**
  అత్యవసర పరిస్థితి సమయంలో ప్రాథమిక హక్కులను సస్పెండ్ చేయుట.
- **ఫ్రెంచ్ రాజ్యాంగం:-**
  రాజ్యాంగ ప్రవేశికలో స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రతత్వం, ఆదర్శాలు. గణతంత్ర విధానం, తాత్కాలిక సభాధ్యక్షుల నియామకం.



నరేష్ జాటోత్ .
రాజనీతి శాస్త్ర అధ్యాపకుడు.
ప్రభుత్వ డిగ్రీ కళాశాల,
రామన్నపేట

## క్విజ్ నోబెల్ బహుమతులు - గెలిచిన భారతీయులు

**1. నోబెల్ బహుమతి గెలిచిన మొదటి భారతీయుడు ఎవరు?**
1) C. V. రామన్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) మదర్ తెరెసా 4) సుబ్రహ్మణ్యన్ చంద్రశేఖర్

**2. 1913లో సాహిత్యంలో నోబెల్ బహుమతిని గెలుచుకున్న భారతీయులు ఎవరు?**
1) ఆర్. కె. నారాయణ్ 2) విక్రమ్ సేథ్
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) కమలాదాస్

**3. 1930లో కాంతి పర్యవేక్షణ కనుగొన్నందుకు నోబెల్ బహుమతిని పొందిన వ్యక్తి ఎవరు?**
1) సత్యేంద్ర నాథ్ బోస్
2) C. V. రామన్ 3) హెూమీ జె. భాభా
4) జగదీశ్ చంద్ర బోస్

**4. 1983లో సూక్ష్మబలం సిద్ధాంతంలో తన కృషి కోసం నోబెల్ బహుమతిని గెలిచిన భారతీయ శాస్త్రవేత్త ఎవరు?**
1) C. N. R. రావు
2) సుబ్రహ్మణ్యన్ చంద్రశేఖర్
3) హర్ గోబింద్ ఖోరానా
4) అబ్దుస్ సలామ్

**5. భారతీయ మూలాలున్న మొట్టమొదటి మహిళా నోబెల్ శాంతి బహుమతి గ్రహీత ఎవరు?**
1) ఇందిరా గాంధీ 2) అరుంధతి రాయ్
3) మదర్ తెరెసా 4) కైలాష్ సత్యార్థి

**6. ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని పొందిన మొదటి భారతీయుడు ఎవరు?**
1) అమర్త్య సేన్
2) వెంకటరమణ రామకృష్ణన్
3) విద్యాధర్ సురాజ్ ప్రసాద్ నాయ్‌పాల్
4) జగదీష్ భగవతి

**7. గ్రీన్ ఫ్లోరోసెంట్ ప్రోటీన్ అభివృద్ధిపై చేసిన కృషికి గాను 2009లో రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమతిని పొందిన భారతీయ సంతతికి చెందిన శాస్త్రవేత్త ఎవరు?**
1) వెంకటరమణ రామకృష్ణన్
2) అభిజిత్ బెనర్జీ
3) వెంకటరమణ ఎస్. నారాయణ
4) హర్ గోబింద్ ఖోరానా

**8. వైద్య శాస్త్రంలో లేదా మెడిసిన్ నోబెల్ బహుమతి పొందిన మొదటి భారతీయ జాతి వ్యక్తి ఎవరు?**
1) వెంకటరమణ రామకృష్ణన్
2) హర్ గోబింద్ ఖోరానా
3) అమర్త్య సేన్ 4) సుబ్రహ్మణ్యన్ చంద్రశేఖర్

**9. భారతదేశంలో జన్మించి , 2001లో సాహిత్యంలో నోబెల్ బహుమతిని పొందిన నోబెల్ గ్రహీత ఎవరు?**
1) అరుంధతి రాయ్
2) విద్యాధర్ సురాజ్ ప్రసాద్ నాయ్‌పాల్
3) ఆర్. కె. నారాయణ్
4) సల్మాన్ రష్దీ

**10. 2009లో రిబోసోమ్స్ యొక్క నిర్మాణ మరియు లక్షణాలపై చేసిన కృషికి రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమతిని పొందిన భారతీయుడు ఎవరు?**
1) వెంకటరమణ రామకృష్ణన్
2) అభిజిత్ బెనర్జీ 3) హర్ గోబింద్ ఖోరానా
4) C. N. R. రావు

**11. ఈ క్రింది నోబెల్ బహుమతులు పొందిన వారిలో భారత దేశంలో జన్మించి, తరువాత అమెరికా పౌరసత్వం పొందిన వారు ఎవరు?**
1) సుబ్రహ్మణ్యన్ చంద్రశేఖర్
2) వెంకటరమణ రామకృష్ణన్
3) హర్ గోబింద్ ఖోరానా
4) రఘురాం రాజన్

**12. 2014లో శిశు శ్రమ వ్యతిరేక ఉద్యమం కోసం నోబెల్ శాంతి బహుమతి పొందిన వారు ఎవరు?**
1) మాదర్ తెరేసా 2) కైలాష్ సత్యార్థి
3) మలాలా యూసుఫ్ జయి 4) ఆంగ్ సాన్ సూ కీ

**13. పోస్ట్‌కలోనియల్ ఫిక్షన్‌లో చేసిన కృషికి 2007లో సాహిత్యంలో నోబెల్ బహుమతిని ఎవరు అందుకున్నారు?**
1) సల్మాన్ రష్దీ 2) అరుంధతి రాయ్
3) విద్యాధర్ సురాజ్ ప్రసాద్ నాయ్‌పాల్
4) కమలాదాస్

**14. సూపర్‌స్ట్రింగ్ థియరీ మరియు సూపర్‌సిమెట్రిక్ క్వాంటం ఫీల్డ్ థియరీకి సంబంధించి ఏ భారతీయ సంతతికి చెందిన భౌతిక శాస్త్రవేత్త ప్రసిద్ధి చెందారు?**
1 ) సుబ్రహ్మణ్యన్ చంద్రశేఖర్ 2 ) అశోక్ సేన్
3) నంబు యోచిరో 4) C. N. R. రావు

**15. భారతదేశంలో జన్మించిన క్రింది నోబెల్ గ్రహీతలలో ఎవరు ఆర్థిక శాస్త్రంలో 2019లో నోబెల్ బహుమతిని గెలుచుకున్నారు?**
1) అభిజిత్ బెనర్జీ 2) అమర్త్య సేన్
3 ) వెంకట్రామన్ రామకృష్ణన్ 4) రఘురామ్ రాజన్

**16. 1979లో మానవతా సేవలకు నోబెల్ శాంతి బహుమతి పొందిన వారు ఎవరు?**
1) ఇందిరా గాంధీ 2) మదర్ తెరెసా
3) మలాలా యూసుఫ్ జయి 4) కైలాష్ సత్యార్థి

**17. భారత్ దేశంలో ఉన్న మరియు 2001లో నోబెల్ సాహిత్య బహుమతిని పొందిన రచయిత ఎవరు?**
1) R. K. నారాయణ్ 2) సల్మాన్ రష్దీ
3) విద్యాధర్ సురాజ్ ప్రసాద్ నాయ్‌పాల్
4) అరుంధతి రాయ్

**18. 2009లో రిబోసోమ్స్ యొక్క అణు నిర్మాణం పై చేసిన పరిశోధనలకు నోబెల్ శాంతి బహుమతి పొందిన భారతీయ శాస్త్రవేత్త ఎవరు?**
1) వెంకటరమణ రామకృష్ణన్
2) హర్ గోబింద్ ఖోరానా
3) C. N. R. రావు 4) జగదీశ్ చంద్ర బోస్

**19. భారతదేశంలో జన్మించి, ప్రయోగాత్మక ఆర్థికశాస్త్రం ద్వారా పేదరిక నిర్మూలనలో చేసిన కృషికి గుర్తింపు పొందిన MITలో ప్రొఫెసర్ మరియు నోబెల్ ప్రైజ్-గెలుచుకున్న ఆర్థికవేత్త ఎవరు?**
1) అమర్త్య సేన్ 2) అభిజిత్ వినాయక్ బెనర్జీ
3) రఘురామ్ రాజన్ 4) జగదీష్ భగవతి

**సమాధానాలు:**
1. 2) రవీంద్రనాథ్ ఠాగూర్,
2. 3) రవీంద్రనాథ్ ఠాగూర్, 3. 2) C. V. రామన్
4. 2) సుబ్రహ్మణ్యన్ చంద్రశేఖర్
5. 3) మదర్ తెరెసా, 6. 1) అమర్త్య సేన్
7. 1) వెంకటరమణ రామకృష్ణన్
8. 2) హర్ గోబింద్ ఖోరానా
9. 2) విద్యాధర్ సురాజ్ ప్రసాద్ నాయ్‌పాల్
10. 1) వెంకటరమణ రామకృష్ణన్
11. 4) రఘురాం రాజన్, 12. 2) కైలాష్ సత్యార్థి
13. 3) విద్యాధర్ సురాజ్ ప్రసాద్ నాయ్‌పాల్
14. 2) అశోక్ సేన్, 15. 1) అభిజిత్ బెనర్జీ
16. 2) మదర్ తెరెసా
17. 3) విద్యాధర్ సురాజ్ ప్రసాద్ నాయ్‌పాల్
18. 1) వెంకటరమణ రామకృష్ణన్
19. 2)అభిజిత్ వినాయక్‌బెనర్జీ



మండా వెంకట అప్పారావు
హైదరాబాద్

# AP/TG TET, DSC స్పెషల్ బయాలజి




**విసర్జన - పదార్థాల తొలగింపు వ్యవస్థ**

**1. మూత్రం ఏర్పడే విధానంలోని దశలు సరైన వరుసక్రమంలో గుర్తించుము.**

ఎ. నాళికాస్రావం బి. గుచ్ఛగాలనం
సి. వరణాత్మక పునఃశోషణ
డి. అధిక గాఢత గల మూత్రం ఏర్పడడం.
1. బి,ఎ,సి,డి 2. ఎ,బి,సి,డి
3. ఎ,సి,బి,డి 4. బి,సి,ఎ,డి

**2. జతపరుచుము**

1. నాళికా స్రావం ఎ. సంగ్రహణ నాళం
2. వరణాత్మక పునఃశోషణ బి. భౌమన్ గుళిక
3. గుచ్ఛగాలనము సి. దూరాగ్ర సంవళిక నాళిక
4. అధిక గాఢత గల మూత్రం ఏర్పడడం డి. సమీప సంవళిక నాళిక

1. సి,ఎ,డి,బి 2. సి,డి,బి,ఎ
3. ఎ,సి,డి,బి 4. ఎ,డి,సి,బి

**3. నాళికాస్రావం వలన జరుగునది**

1. మూత్రం యొక్క పిహెచ్ సమతుల్యమవుతుంది
2. రక్తం యొక్క పిహెచ్ సమతుల్యమవుతుంది
3. రక్తం, మూత్రం యొక్క పిహెచ్ సమతుల్యం అవుతుంది
4. అధిక గాఢత గల మూత్రం ఏర్పడుతుంది.

**4. మూత్రపిండంలో పిరమిడ్‌లు మరియు కెలిసెస్‌లు నిర్మాణాలను ఏర్పరిచేది?**

1. సమీప సంవళిక నాళిక 2. హెన్లీశిఖ్యం
3. దూరస్థ సంవళిక నాళిక
4. సంగ్రహణ నాళం

**5. ప్రాథమిక మూత్రం నుండి శరీరానికి ఉపయోగపడే పదార్థాలు దేనిలోనికి పునఃశోషణ అవుతుంది?**

1. సమీప సంవళిత నాళిక 2. హెన్లీశిఖ్యం
3. దూరాగ్ర సంవళిక నాళిక
4. బాహ్య రక్తకేశ నాళికల వల

**6. మాల్ఫీజియన్ దేహం అని దేనిని అంటారు?**

1. అభివాహ ధమనిక మరియు భౌమన్ గుళిక
2. భౌమన్ గుళిక మరియు అపవాహ ధమనిక
3. భౌమన్ గుళిక మరియు రక్తకేశనాళిక గుచ్ఛం
4. అభివాహ ధమనిక మరియు రక్తకేశనాళిక గుచ్ఛం.

**7. రక్తకేశ నాళిక గుచ్ఛమును ఏర్పరుచునది?**

1. వృక్క ధమని 2. వృక్కసిర
3. అపవాహి ధమనిక
4. అభివాహ ధమనిక

**8. ఫోడోసైట్ కణాలు ఉండు చోటు**

1. రక్తకేశ నాళికా గుచ్ఛము
2. భౌమన్ గుళిక
3. సమీపస్థ సంవళిక నాళం
4. హెన్లీశిఖ్యం

**9. పెరిస్టాలిసిస్ చలనాలు వేటిలో కలుగుతాయి?**


1. మూత్రాశయం
2. మూత్రనాళికలు
3. మూత్రాశయం, ప్రసేకం
4. మూత్రనాళికలు, ప్రసేకం

**10. ఎక్కువ నీరు తాగినపుడు**

1. వాసోప్రెస్సిన్ ఎక్కువగా ప్రవించబడుతుంది
2. వాసోప్రెస్సిన్ తక్కువ ప్రవించబడుతుంది
3. వాసోప్రెస్సిన్ ప్రవించబడదు
4. వాసోప్రెస్సిన్ తక్కువ విడుదలయి అధిక గాఢత గల మూత్రం విసర్జించబడుతుంది.

**11. వాసోప్రెస్సిన్ హార్మోన్ దేనిపై చర్య జరుపును?**

1. సమపస్థ సంవళిక నాళిక 2. హెన్లీశిఖ్యం




3. దూరస్థ సంవళిక నాళిక
4. సంగ్రహణ నాళం

**12. మూత్ర జననేంద్రియ నాళం అని దేనిని అంటారు?**

1. అళిందము 2. మూత్రనాళికలు
3. ప్రసేకము 4. మూత్రాశయం

**13. వర్తుల సంవరణి ఉండుచోటు?**

1. మూత్రనాళాలు మూత్రాశయంలోనికి తెరుచుకునే చోటు
2. మూత్రాశయం ప్రసేకంలోనికి తెరుచుకునే చోటు
3. మూత్రాశయం అళిందములోనికి తెరుచుకునే చోటు
4. ప్రసేకము అళిందములోనికి తెరుచుకునే చోటు

**14. రక్తంలో ఉండవలసిన సాధారణ కొలెస్ట్రాల్ స్థాయి?**

1. 60-100 గ్రా/డి.లీ.
2. 80-100 మి.గ్రా./డి.లీ.
3. 150-180 మి.గ్రా./డి.లీ
4. 150-200 మి.గ్రా./డి.లీ.

**15. వృక్కసిరను ఏర్పరిచేది?**

1. అపవాహి ధమనిక
2. అభివాహ ధమనిక
3. రక్తకేశ నాళిక గుచ్ఛం
4. బాహ్య రక్తకేశ నాళిక వల

**16. మూత్రం బయటకు వచ్చే మార్గాన్ని ఆవరించి ఎన్ని వర్తుల సంవరణీ కండరాలుంటాయి?**

1. 2 2. 4
3. 1 4. 6

**17. సరైన వాక్యమును ఎంచుకొనుము.**

1. కాలేయం-ప్రోటీన్ల జీర్ణక్రియ-అమైనేషన్-యూరియా
2. కాలేయం-ప్రోటీన్ల జీర్ణక్రియ-డీ అమైనేషన్ -అమ్మోనియా
3. కాలేయం - ప్రోటీన్ల జీర్ణక్రియ - అమైనేషన్ - అమ్మోనియా
4. కాలేయం - ప్రోటీన్ల జీర్ణక్రియ - డీ అమైనేషన్ - యూరియా

**18. ఇఎస్ఆర్‌డి అనగా?**

1. ఎండ్ స్టేజ్ రెనల్ డిసీజ్
2. ఎండ్ స్టేజ్ రన్ డిసీజ్
3. ఎండ్ స్టేజ్ రీజన్ డిసీజ్
4. ఎండ్ స్టేజ్ రీచ్ డిసీజ్

**19. వార్నిష్‌ల తయారీలో ఉపయోగపడేవి?**

1. రెసిన్‌లు-తుమ్మ, తంగేడు
2. టానిన్‌లు-తుమ్మ, పైనస్
3. రెసిన్‌లు - పైనస్
4. టానిన్‌లు - పైనస్

**20. ఉపవాసం ఉన్నపుడు రక్తంలో ఉండవలసిన గ్లూకోజ్ సాధారణ స్థాయి?**

1. 60-100 మి.గ్రా./డి.లీ.
2. 80-100 మి.గ్రా./డి.లీ.
3. 150-180 మి.గ్రా./డి.లీ.
4. 150-200 మి.గ్రా./డి.లీ.

**21. లేటెక్స్ ను ఇచ్చే మొక్కలు?**

1. హీలియ బ్రెజీలియన్సిస్
2. జట్రోప
3. హీవియ బ్రెజీలియన్సిస్, జట్రోప
4. హీవియా బ్రెజీలియాన్సిస్, జట్రోప, చికిల్

**22. వ్యక్తికి సంబంధించి రక్తం మరియు మూత్రం పరీక్షలను నిర్వహించునది?**

1. డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయాలజీ
2. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజియాలజీ
3. డిపార్ట్‌మెంట్ ఆఫ్ యూరాలజీ
4. డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోకెమిస్ట్రీ

**23. మొట్టమొదటగా విసర్జకాంగాలు ఏ జీవులలో ఏర్పడ్డాయి?**

1. అనెలిడ 2. ఆర్థ్రోపోడ
3. నిమాటీహెల్మింథిస్
4. ప్లాటీ హెల్మింథిస్

**24. మూత్రపిండాలు పనిచేయక పోవడాన్ని ఏమంటారు?**

1. ఇఎస్ఆర్‌డి 2. యురేరియా
3. 1 & 2 4. డయాబెటిస్ ఇన్‌సిపిడస్

**25. మొక్కలు తమ వ్యర్థపదార్థాలను దేనిలో నిల్వ చేసుకుంటాయి?**

1. పత్రాలు, కాండం
2. పత్రాలు, బెరడు
3. పత్రాలు, బెరడు, పండ్లు
4. పత్రాలు, బెరడు, వేర్లు, పండ్లు.

**26.** జలప్రసరణ వ్యవస్థ విసర్జక వ్యవస్థగా కలిగిన జీవుల వర్గం?

1. పొరిఫెరా 2. సీలెంటరేట 3. 1 & 2 4. ఇఖైనోడర్మేటా

**27. డయాలసిస్ చేయడానికి పట్టే సమయం?**

1. 3-6 సె 2. 2-6 నిమిషాలు
3. 3-6 గంటలు 4. 3-6 రోజులు

**28. పెద్దపేగు యొక్క ఉపకళాకణజాలం నుండి వేరు చేయబడి మలంతో పాటు బయటికి విసర్జించబడేవి?**

1. సోడియం, మెగ్నీషియం, ఐరన్
2. పొటాషియం, మెగ్నీషియం, ఐరన్
3. కాపర్, ఐరన్, మెగ్నీషియం
4. కాల్షియం, మెగ్నీషియం, ఐరన్

**29. తోళ్ళను పదును చేయడానికి మరియు మందులలో ఉపయోగించేవి**

1. రెసిన్‌లు - తుమ్మ, తంగేడు
2. టానిన్‌లు - తుమ్మ, తంగేడు
3. టానిన్‌లు - పైనస్, తంగేడు
4. టానిన్‌లు - పైనస్, తుమ్మ

**30. ముత్రపిండాల అధ్యయనం? (కిడ్నీ స్టడీ)**

1. నెఫ్రాలజీ 2. కార్డియాలజీ
3. పల్మనాలజీ 4. హైడ్రాలజీ

**జవాబులు :**

1)4, 2)2, 3)1, 4)4, 5)4, 6)3, 7)4, 8)2, 9)2, 10)3, 11)4, 12)3, 13)2, 14)4, 15)4, 16)2, 17)4, 18)1, 19)3, 20)1, 21)4, 22)4, 23)4, 24)1, 25)3, 26)4, 27)3, 28)4, 29)2, 30)1



**D. Sai Sree Reddy**
**Content Writer**

## రచనలకు ఆహ్వానం

పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ, టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

# వీక్లీ రౌండప్

## అంతర్జాతీయం

**మార్చి 31- ఏప్రిల్ 6**

- శ్రీలంక అత్యున్నత పురస్కారం మిత్ర విభూషణ్‌ను ప్రధాని మోదీ అందుకున్నారు. ఆ దేశ అధ్యక్షుడు అనుర కుమార దిసనాయక ఆ అవార్డు మోదీకు అందించారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ కీలక పాత్ర పోషించినట్లు శ్రీలంక అధ్యక్షుడు తెలిపారు. మిత్ర విభూషణ్ సిల్వర్ మెడల్లో 9 రకాల లంక ముత్యాలు ఉంటాయి. కమలం, విశ్వం, సూర్యుడు, చంద్రుడు, వరి కంకి గుర్తులు ఉన్నాయి. దీనిలో ధర్మచక్రం బౌద్ధ సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తుంది. వరి కంకులతో ఉన్న పూర్ణ కలశం సమృద్ధికి చిహ్నం.
- 199 దేశాలతో రూపొందించిన, నొమడ్ క్యాపిటలిస్ట్ పాస్‌పోర్ట్ సూచీ-2025 ప్రకారం ప్రపంచంలో శక్తివంతమైన పాస్ పోర్టుల జాబితాలో ఐర్లాండ్ అగ్ర స్థానంలో నిలిచింది.
- బ్యాంకాక్‌లో జరుగుతున్న బిమ్స్టెక్ శిఖరాగ్ర సమావేశాల్లో బంగ్లాదేశ్ చీఫ్ అడ్వైజర్ మొహమ్మద్ యూనస్‌ను ప్రధాని మోదీ కలిశారు. తరువాత బ్యాంకాక్‌లో ఉన్న వాట్ పో బౌద్ధ ఆలయాన్ని ప్రధాని మోదీ సందర్శించారు.
- వచ్చే ఏడేళ్లలో మొత్తం కోడింగ్‌లో 95 శాతం కృత్రిమ మేధ (ఏఐ) రాసినదే అవుతుందని మైక్రోసాఫ్ట్ సీటీఓ కెవిన్ స్కాట్ చెప్పారు.
- హిందూ మహాసముద్రం, ఇండోపసిఫిక్ ప్రాంతాల్లో బీ2 బాంబర్లను అమెరికా మోహరించింది.
- అమెరికా పౌరసత్వానికి వీలు కల్పించే గోల్డ్ కార్డును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆవిష్కరించారు.
- దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్‌ను ఆ పదవి నుంచి తొలగిస్తూ ఆ దేశ రాజ్యాంగ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.
- ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితా 2025 లో ఎలాన్ మస్క్ 342 బిలియన్ డాలర్ల నికర విలువతో టాప్ ప్లేస్ దక్కించుకున్నారు. ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు మార్క్ జుకర్‌బర్గ్ రెండో స్థానంలో, అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ మూడో స్థానంలో నిలిచారు.
- వాహనాల డ్రైవర్లకు ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకర దేశంగా దక్షిణాఫ్రికా వరుసగా రెండవ ఏడాది జాబితాలో మొదటి స్థానాన్ని దక్కించుకుంది

## రాష్ట్రీయం

**మార్చి 31- ఏప్రిల్ 6**

- గుంటూరులో బర్డ్‌ఫ్లూ రీజనల్ సర్వైలెన్స్ సెంటర్ ఏర్పాటు చేశారు.
- ఏపీ సిఎం చంద్రబాబు పీ4 కార్యక్రమం కింద 41 కుటుంబాలను గుర్తించి అభివృద్ధి చేసే బాధ్యతను పారిశ్రామిక వేత్తలకు అప్పగించారు. సామాజిక న్యాయం కోసం ఈ కార్యక్రమం ద్వారా పేదరిక నిర్మూలనకు సహాయం చేయాలని పిలుపునిచ్చారు
- విశాఖపట్నం తీరంలో జరుగుతున్న టైగర్ ట్రయంఫ్-2025 లో పాల్గొనడానికి అమెరికా యుద్ధ నౌకలు 'యుఎస్ఎస్ కామ్‌స్టాక్', 'యుఎస్ఎస్ రాల్ఫ్ జాన్సన్' విశాఖ చేరుకున్నాయి.
- హైదరాబాద్ కు చెందిన అంకుర సంస్థ యూఆర్ అడ్వాన్స్డ్ థెరప్యూటిక్స్ ఢిల్లీలో జరిగిన "స్టార్టప్ మహారథి" పోటీలో బయోటెక్నాలజీ, ఆరోగ్య రంగంలో పురస్కారాన్ని గెలుచుకుంది.
- తెలంగాణ ప్రభుత్వం లోకాయుక్తగా హైకోర్టు రిటైర్డు జడ్జి జస్టిస్ ఏ రాజశేఖర్‌రెడ్డి, మానవ హక్కుల కమిషన్ చైర్మన్‌గా జస్టిస్ షమీమ్ అక్తర్ పేర్లను ఖరారు చేసింది.
- తెలంగాణ బాలల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్‌గా కొత్తకోట సీతాదయాకర్‌రెడ్డి నియమితులయ్యారు.






## జాతీయం

**మార్చి 31- ఏప్రిల్ 6**

- రామేశ్వరాన్ని తమిళనాడుతో కలుపుతూ నిర్మించిన కొత్త పంబన్ రైల్వే బ్రిడ్జ్‌ను ఏప్రిల్ ఆరో తేదిన ప్రధాని మోదీ ప్రారంభించారు.
- ప్రపంచంలో శక్తివంతమైన పాస్ పోర్టుల జాబితాలో భారత్ నిరుడు 147వ ర్యాంకులో ఉండగా, ఈ ఏడాది 148వ ర్యాంకుకు పడిపోయింది.
- సుదీర్ఘ చర్చ అనంతరం వివాదాస్పద వక్ఫ్ సవరణ బిల్లు- 2025 ఏప్రిల్ 4న పార్లమెంట్ ఆమోదం పొందింది. దీనికి రాష్ట్రపతి ముర్ము ఆమోదం తెలిపారు. దీంతో ఈ బిల్లు చట్టంగా మారటానికి మార్గం ఏర్పడింది.
- తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు కే అన్నామలై ఆ పదవికి రాజీనామా చేశారు.
- లోక్‌సభలో ఒక కొత్త రికార్డు నమోదైంది. ఒకే రోజు 202 మంది ఎంపీలు ఏప్రిల్ 3న ఐదు గంటలకు పైగా జీరో అవర్లో ప్రసంగించి రికార్డు సృష్టించారు.
- ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ థాయ్‌లాండ్ పర్యటనకు వెళ్లారు.
- 2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు. ఆయా ధాలు వదిలేసి ప్రజలలో కలవాలని మావోయిస్టులకు అమిత్ షా విజ్ఞప్తి చేశారు. 2026 మార్చిలోగా మావోయిస్టుల సమస్యను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యమని ఆయన బస్తర్ పాండుమ్ కార్యక్రమంలో వెల్లడించారు.



- అంతరిక్షం నుంచి భారత్ అద్భుతంగా కనిపిస్తున్నట్లు ఆస్ట్రోనాట్ సునీతా విలియమ్స్ తెలిపారు.
- ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితా 2025 లో భారత్ 205 మంది బిలియనీర్లతో మూడో స్థానంలో నిలిచింది. ఆసియాలోనే అత్యంత సంపన్నుడు, రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ 92.5 బిలియన్ డాలర్ల సంపదతో ఈ జాబితాలో 18వ స్థానంలో నిలిచారు. గౌతమ్ అదానీ 56.3 బిలియన్ డాలర్ల సంపదతో 28వ స్థానంలో ఉన్నారు.
- అత్యంత సంపన్న భారతీయ మహిళగా సావిత్రి జిందాల్ నిలిచారు.
- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యూహాత్మక ప్రాంతమైన కర్ణాటకలోని కర్వార్ నావికా దళ స్థావరంలో ఇండియన్ ఓషన్ షిప్ సాగర్‌ను ప్రారంభించారు.
- జర్మనీ తత్వవేత్త, సోషలిస్టు నేత, కమ్యూనిజం రూపకర్త కార్ల్ మార్క్స్ విగ్రహాన్ని చెన్నైలో ప్రతిష్ఠించనున్నారు.
- అమెరికా ప్రైవేట్ స్పేస్ సంస్థ 'ఏగ్జం' చేపడుతున్న మానవ సహిత అంతరిక్ష ప్రయోగం 'ఏఎక్స్-4' మిషన్‌కు భారత వ్యోమగామి శుభాన్షు శుక్లా పైలట్‌గా వ్యవహరిస్తారు.
- ప్రధాని నరేంద్ర మోదీ ప్రైవేట్ సెక్రటరీగా ఐఎఫ్ఎస్ అధికారిణి నిధి తివారీని నియమించారు.
- శ్రీలంక పర్యటనలో ప్రధాని మోదీ, తమిళ మత్స్యకారుల సమస్యను లంకాధ్యక్షుడితో చర్చించారు.
- జమిలి ఎన్నికల ప్రక్రియ 2029 లోక్‌సభ ఎన్నికల తర్వాతే ప్రారంభమవుతుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.
- అప్రమత్తంగా నిమిషాల్లోనే ఘటన స్థలానికి చేరుకునేందుకు గుజరాత్ పోలీసులు 'జీపీ-ద్రష్టి' అనే డ్రోన్ వ్యవస్థను ప్రారంభించారు.
- తమిళనాడు అసెంబ్లీ ఆమోదించిన 'నీట్' మినహాయింపు బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరస్కరించారు.

---

# విద్య, ఉద్యోగ సమాచారం

**ఏపీపీఎస్సీ గ్రూప్ 2 మెయిన్స్ ఫలితాలు**

2005 ఫిబ్రవరి 23వ తేదిన నిర్వహించిన ఏపీపీఎస్సీ గ్రూప్ 2 మెయిన్స్ ఫలితాలు విడుదలయ్యాయి. మొత్తం 905 ఉద్యోగాలు ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేస్తారు. ధ్రువపత్రాల పరిశీలనకు 1:2 నిష్పత్తిలో (స్పోర్ట్స్ సహా సాధారణ కోటాతో కలిపి) మొత్తం 2,517 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. వీరందరికీ సర్టిఫికెట్ వెరిఫికేషన్ తేదీలను కాల్ లెటర్ల ద్వారా తెలియజేస్తారు. గ్రూప్ 2ఉద్యోగ నియామకాల్లో రోస్టర్ పాయింట్ల అంశంపై హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉంది. హైకోర్టు తుది తీర్పునకు లోబడి ఫైనల్ నియామక ప్రక్రియ చేపట్టనున్నట్లు ఏపీపీఎస్సీ స్పష్టం చేసింది. ఫలితాలతో పాటు మెయిన్ పరీక్ష ఫైనల్ కీని కూడా అధికారులు వెబ్‌సైట్‌లో పొందుపరిచారు.

**తెలంగాణ గురుకుల ఫలితాలు**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల విద్యాలయాల్లో 5వ తరగతి ప్రవేశాలకు సంబంధించిన పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ప్రవేశ పరీక్ష రాష్ట్ర వ్యాప్తంగా ఫిబ్రవరి 23వ తేదీన నిర్వహించారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి గురుకుల విద్యాసంస్థల్లో 5వ తరగతిలో ప్రవేశాలకై ఈ ప్రవేశ పరీక్ష నిర్వహించారు. విద్యార్థులు తమ ఫలితాలను https://www.tgswreis.telangana.gov.in/ ద్వారా తెలుసుకోవచ్చు.

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫెలోషిప్**

గ్రామాల్లో మార్పు కోసం పనిచేయాలనుకునే వారికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యూత్ ఫర్ ఇండియా




ఫెలోషిప్ 2025-26 పేరిట 13 నెలల ఇంటర్న్‌షిప్ ఆఫర్ చేస్తోంది. గ్రామీణ భారతదేశంలో సామాజిక మార్పును నడిపించే లక్ష్యంతో ఈ ప్రతిష్ఠాత్మక ఫెలోషిప్ కార్యక్రమం తీసుకొచ్చింది. ఈ ఫెలోషిప్‌కు ఎంపికైన అభ్యర్థులకు భారతదేశం అంతటా అభివృద్ధి ప్రాజెక్టుల్లో పనిచేసేందుకు, గ్రామీణ వర్గాల సంక్షేమానికి తోడ్పడే అవకాశం కలుగుతుంది. విద్య, ఆరోగ్య సంరక్షణ, జీవనోపాధి వంటి కీలక సమస్యలను పరిష్కరించడానికి, గ్రామీణ భారతదేశాన్ని సాధికారపరచి యువతలో సామాజిక బాధ్యత స్ఫూర్తిని పెంపొందించేందుకు కావాల్సిన నైపుణ్యాలపై శిక్షణ ఇస్తారు.

**దరఖాస్తుకు అర్హతలు**

ఈ ఎస్‌బీఐ ఫెలోషిప్ వ్యవధి 13 నెలలు. దరఖాస్తు చేయాలనుకునే విద్యార్థులు 2025 అక్టోబర్ 1వ తేదీ నాటికి ఏదైనా డిగ్రీ పూర్తి చేసి ఉండాలి. భారతీయ పౌరులై ఉండాలి. అభ్యర్థుల వయసు 21-32 ఏళ్ల లోపు ఉండాలి. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలతో మమేకం కావాలనుకొనే వారికి ప్రాధాన్యం ఉంటుంది.

**ఎస్‌బీఐ ఫెలోషిప్ ఎంపిక విధానం**

యూత్ ఫర్ ఇండియా ఫెలోషిప్ ప్రోగ్రామ్‌కు రిజిస్ట్రేషన్ అండ్ ఆన్‌లైన్ అసెస్‌మెంట్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేస్తారు. తొలుత అభ్యర్థులు తమ వివరాలతో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. రెండో దశలో సెలక్షన్ బోర్డు అడిగే అంశాలపై ఆన్‌లైన్ అసెస్‌మెంట్ అందించాల్సి ఉంటుంది. ఇందులో గ్రామీణాభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, అభ్యర్థి సూచనలను అడుగుతారు. అనంతరం సెలక్షన్ బోర్డుతో పర్సనల్ ఇంటర్వ్యూ ఉంటుంది. ఈ ఫెలోషిప్‌కు ఎంపికైన వారికి వసతి కోసం నెలకు రూ.16 వేలు చొప్పున స్టైపెండ్ రూపంలో ఇస్తారు. ఫెలోషిప్‌ను విజయవంతంగా పూర్తి చేసిన వారికి ఇతర అలవెన్సుల రూపంలో రూ.90,000 అందజేస్తారు. మొత్తంగా పూర్తి కాలంలో రూ.3,37,000 స్టైపెండ్ అందుకోవచ్చు. అభ్యర్థులు పూర్తి వివరాలు తెలుసుకోవడానికి, దరఖాస్తు చేసుకోవడానికి https:// youthforindia.org/application వెబ్‌సైట్ చూడండి.

**పదోతరగతి, ఇంటర్ ఫలితాల తేదీలు**

ఏపీ, తెలంగాణలలో పదో తరగతి, ఇంటర్ పబ్లిక్ పరీక్షలు రాసిన విద్యార్థులు ఫలితాల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

ఏపీలో పదోతరగతి పరీక్షలు మార్చి 17 నుంచి మొదలై మార్చి 31న పూర్తయ్యాయి. ఏప్రిల్ 3 నుంచి మూల్యాంకనం ప్రారంభం అయింది. ఏప్రిల్ 9లోగా మూల్యాంకనం పూర్తి చేసేందుకు ఏపీ విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల చివరి వారంలో ఏపీలో టెన్త్ ఫలితాలు విడుదలయ్యే అవకాశముంది. ఏపీ పదో తరగతి ఫలితాల కోసం విద్యార్థులు వాట్సాప్ నెంబర్ 9552300009 లేదా అధికారిక వెబ్‌సైట్ https://www.bse.ap.gov.in ద్వారా చెక్ చేసుకోవచ్చు.

తెలంగాణలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగాయి. తెలంగాణలో కూడా పరీక్షా ఫలితాలు ఏప్రిల్ నెలాఖరు కల్లా వచ్చే అవకాశముంది. టెన్త్ ఫలితాల కోసం అధికారిక వెబ్‌సైట్ https://www.bse.telangana.gov.in చూడండి.

**ఇంటర్ ఫలితాలు..**

ఇంటర్ పరీక్షల మూల్యాంకనం పూర్తయి ఫలితాలను కంప్యూటరీకరణ చేస్తున్నారు. ఏపీ ఇంటర్మీడియట్ ఫలితాలను ఏప్రిల్ 12-15 తేదీల మధ్య విడుదల చేసేందుకు కసరత్తులు చేస్తున్నారు. వాట్సాప్ నంబర్ 9552300009 లేదా అధికారిక వెబ్‌సైట్ https://bie.ap.gov.in చూడండి. తెలంగాణలో ఇంటర్ ఫలితాలు ఏప్రిల్ చివరి వారంలో విడుదల చేస్తారు. ఫలితాల కోసం tgbie.cgg.gov.in చూడండి.